f/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
సోమవారం
27-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 299
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, సోమవారం, తిథి. పౌర్ణమి మ.02.46 వరకు, నక్షత్రం: కృత్తిక, మ:01.35 వరకు, వర్జ్యం: ఉ.05.33-07.08 వరకు, దుర్ముహూర్తం: మ.12.25-01.09 వరకు, రాహుకాలం: ఉ.07.54-09.17 వరకు



## రాజ్యాంగంలో న్యాయవ్యవస్థకు ముఖ్య ప్రాముఖ్యత

ఆలిండియా జ్యుడీషియల్ సర్వీసుతో మెరుగైన న్యాయం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజలు కోర్టులకు వెళ్లడానికి జంకవద్దు..

అలాగే చివరి ప్రయత్నంగాను భావించవద్దు : సీజేఐ

**న్యూఢిల్లీ, నవంబర్ 26 :** ప్రజలకు మరింత మెరుగ్గా న్యాయాన్ని అందించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలు సూచనలు చేశారు. అందుకు ఆల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీసును ఏర్పాటు చేయాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు ఆదివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగంలో న్యాయవ్యవస్థకు ఉన్న ప్రాముఖ్యత అద్వితీయమైనది. బెంచ్ అండ్ బార్‌లో అన్ని వర్గాల వారికి అవకాశం కల్పిస్తే సరైన న్యాయం అందించడం సాధ్యమవుతుంది. ఆల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీస్‌ను ఏర్పాటు చేయడం మరింత మెరుగైన న్యాయాన్ని అందించడానికి తోడ్పడుతుంది. అంతేకాకుండా దీన్ని ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు చెందిన ..మిగతా 2లో

## ఒక్కసారి ఆలోచించండి..



స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి

విదేశాలకు వెళ్లి చేసుకోవడంపై మోడీ కీలక వ్యాఖ్యలు

ముంబై ఉగ్రదాడి జరిగి 15 ఏళ్లు పూర్తి

అది భారత్‌పై జరిగిన అత్యంత హేయమైన దాడి

మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

2

## సొరంగం రెస్క్యూ ఆపరేషన్‌లో సైన్యం ఎంట్రీ



వివరాలు.. 2లో

## బీఆర్‌ఎస్, బీజేపీ బొమ్మ బొరుసు లాంటివి

బీజేపీ పార్టీ బీఆర్‌ఎస్ గెలుపు కొరకు పనిచేస్తుంది

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య



**మహబూబ్‌నగర్, నవంబర్ 26 (మనం న్యూస్):** నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా.. అక్కడ నిర్వహించిన రోడ్డు షోలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్‌ఎస్‌పై విరుచుకుపడ్డారు. బీఆర్‌ఎస్, బీజేపీ బొమ్మ బొరుసు లాంటివని విమర్శించారు. బీజేపీ పార్టీ బీఆర్‌ఎస్ గెలుపు కొరకు పనిచేస్తుందని చెప్పారు. కేసీఆర్ 10 సంవత్సరాల ..మిగతా 7లో



# బీజేపీతోనే సామాజిక న్యాయం

దుబ్బాక, హుజురాబాద్ ట్రైలర్.. ఇక సినిమాయే

మల్లన్న సాగర్ బాధితుల గోస పట్టదా?

స్కీముల పేరుతో స్కాములు చేసిన కేసీఆర్

అధికారంలోకి వస్తే బిసియే ముఖ్యమంత్రి

మాదిగలకు అన్యాయం జరగనివ్వం

ప్రధాని నరేంద్ర మోదీ

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు కార్బన్ కాగితాల వంటివని, వీరిద్దరితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.. దేశంలో కాంగ్రెస్ సుల్తాన్‌లను పెంచిపోషిస్తుంటే రాష్ట్రంలో బిఆర్‌ఎస్ రజాకార్ల వారసులకు అండగా ఉంటుంది

- ప్రధాని మోదీ



**సిద్దిపేట, నవంబర్ 26 (మనం ప్రతినిధి):** సామాజిక న్యాయం, సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బడుగుబలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం మినహా పార్టీలు వారికి చేసిన ..మిగతా 2లో

# కొట్లాడేటోనికే కత్తియ్యాలే



అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తాం

మూడేళ్లలో ఏకాణ పని జరగలే

కత్తిపోట్ల సంస్కృతి వద్దు

ముఖ్యమంత్రి కేసీఆర్

**సిద్దిపేట/దుబ్బాక, నవంబర్ 26 (మనం ప్రతినిధి):** కత్తి ఒకరికిచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎలా..? కొట్లాడేటోనికే కత్తియ్యాలె.. అభివృద్ధి పనులు జరగాలంటే ఏ పార్టీ ప్రభుత్వంలో ఉంటుందో ఆ పార్టీ వ్యక్తినే గెలిపియ్యాలే.. అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మిగతా 2లో

## ఇందిరమ్మ రాజ్యమంటే కన్నీళ్ల రాజ్యమే

మోసపూరిత హామీలను నమ్మితే ఆగమైతరు..

వేములవాడ బహిరంగ సభలో సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

## గోషామహల్ బీజేపీ అభ్యర్థిని ఓడిస్తాం

మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 26 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్‌లో బీజేపీ అభ్యర్థిని ఓడిస్తామని ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కేటీఆర్ చెప్పారు. రైతుబంధు కొత్త పథకం కాదు.. కొన్నేళ్లుగా కొనసాగుతున్న పథకం అన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదన్నారు. రాహుల్ గాంధీ 2014 నుంచి నిరుద్యోగిగా ఉన్నారని తెలిపారు. ఈ పదేళ్లలో తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాల భర్తీ చేసిన రాష్ట్రం లేదన్నారు. కర్నాటకలో ఏడాదిలోపు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామనిచెప్పారు. కర్నాటకలో ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదని కెటిఆర్ ఆరోపించారు. బిఆర్‌ఎస్ శ్రేణులు ఎక్కడి వారు అక్కడ దీక్ష దివస్ జరుపుకుని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు, పండ్లు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు స్వీయ పాలనే శ్రీరామరక్ష అన్నారు. ఐటి దాడులు కేవలం కాంగ్రెస్ నేతలపైనే జరుగుతున్నాయనటం అవాస్తవం అని ఆయన తెలిపారు.

## దొర పాలన పోయి ప్రజా పాలన రావాలి

తెలంగాణలో గెలుస్తున్నాం.. ఢిల్లీలో జెండా పాతుతాం

నిరుద్యోగుల బతుకులు రోడ్డుపాలు

కాంగ్రెస్ రాగానే జాబ్ క్యాలెండర్

దోచుకున్న సొమ్ము రికవరీ చేస్తాం

బిఆర్‌ఎస్, ఎంఐఎం, బీజేపిలు ఒక్కటే

లోక్‌సభ సభ్యులు రాహుల్ గాంధీ



**సిద్దిపేట/సంగారెడ్డి, నవంబర్ 26 (మనం ప్రతినిధి):** తెలంగాణ వస్తే చదువుకున్నోళ్లందరికీ నౌకర్లొస్తాయని ఎంతో ఆశతో తెలంగాణను సాధించుకుంటే కేసీఆర్ సర్కార్ వారి బతుకులను ఆగం చేసి వారి భవితను రోడ్డుపాలు చేశారని లోక్‌సభ సభ్యులు రాహుల్‌గాంధీ అన్నారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు వేసినట్టే వేసి పేపర్ లీకేజీలతో వారి బతుకులను నట్టేట ముంచారన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న కేసీఆర్ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశాడో చెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆందోల్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు దామోదర్ రాజనర్సింహా, జగ్గారెడ్డిలకు మద్దతుగా నిర్వహించిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. రాబోయే తెలంగాణ సర్కార్‌లో మండలానికో ఇంటర్నేషనల్ సాయి విద్యాసంస్థలను నెలకొల్పుతామన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ హయాంలో కట్టించిన భవనాలు తప్పితే బిఆర్‌ఎస్ విద్యార్థుల సౌకర్యాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కమీషన్‌ల కోసం నిర్మించిన కాళేశ్వరం నాణ్యతా లోపంతో కుంగుతోందని, నేను వెళ్లే వరకు కూడా తప్పుడు ప్రచారమంటూ బిఆర్‌ఎస్ సమర్థించుకుందన్నారు. ధరణి పోర్టల్ పేరుతో వేల ఎకరాల భూములను మాయం చేశారని, కాంగ్రెస్ సర్కార్ రాగానే ధరణి పోర్టల్ తొలగిస్తామన్నారు. మాట మాట్లాడితే కాంగ్రెస్ ఏం చేసిందంటూ కామెంట్ చేస్తున్న కేసీఆర్ తొమ్మిదేళ్లుగా మీరేం చేశారో చెప్పాలన్నారు. దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలే అవినీతికి పాల్పడ్డారంటూ స్వయంగా కేసీఆరే చెప్తున్నాడని, దీన్నిబట్టి పథకాలు ..మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నది

బీఆర్‌ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవు



వ్యవసాయ పారిశ్రామికంగా మధిరను అభివృద్ధి చేస్తా

సీఎల్పీ నేత, కాంగ్రెస్ మధిర అభ్యర్థి భట్టి విక్రమార్క

మీ గుండెల్లో ఉన్న భట్టి విక్రమార్కను గెలిపించండి

మధిర బైక్ ర్యాలీలో తుమ్మల, పొంగులేటి పిలుపు

**మధిర, నవంబర్ 26 (మనం న్యూస్):** బీఆర్‌ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవని, డిసెంబర్ 3న వెలువడే ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మధిర పట్టణంలోని డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అంతకుముందుసీఎల్పీ నేత భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ మధిర నియోజకవర్గంలో ..మిగతా 2లో



7

## తెలంగాణలో ప్రభుత్వం మాదే

మోడీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

కేసీఆర్‌ను కాపాడుతున్నది మోడినే

కరీంనగర్‌లో పురుమల్ల శ్రీనివాస్‌ను గెలిపించండి

ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్

దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే సత్తా కాంగ్రెస్‌కే ఉంది

నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే విజయం

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

## బీఆర్‌ఎస్‌ను ఇక భరించం.. సాగనంపాల్సిందే



తెలంగాణలో బీఆర్‌ఎస్ పాలన అవినీతి మయంగా మారింది

ఈనెల 30న ప్రజలు ఇచ్చే తీర్పు ఇదే

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్/పాలకీడు, నవంబర్ 26 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని ఈ నెల 30న జరగనున్న ..మిగతా 7లో

### మంచిమాట

శత్రువు నిన్ను ఎంత బాధపెట్టినా శత్రువు ముందు బాధపడకు ఎందుకంటే నీ బాధ వారికి ఇంకా సంతోషాన్ని ఇస్తుందే కానీ కనికరించేలా చేయదు కష్టమో, నష్టమో నవ్వుతూనే ఉండు నీ నవ్వే వారి గుండెలో మంట పెట్టేది.

శుభోదయం



## బీజేపీతోనే సామాజిక న్యాయం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనమేమీ లేదని, బీజేపితోనే బడుగు బలహీన వర్గాల్లో మార్పు సాధ్యమవుతుందన్నారు. ఎంతోమంది ప్రతి భావంతులైన బడుగు బలహీన వర్గాల నాయకులు ఉన్నప్పటికీ వారికి అవకాశం ఇవ్వలేదు. తెలంగాణలో బీజేపి ప్రభుత్వంలో బిసినే ముఖ్యమంత్రి చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, దూది శ్రీకాంత్‌రెడ్డి, పంజా విజయ్‌కుమార్, నందీశ్వర్ గౌడ్, పులిమామిడి రాజుల కు మద్ధతుగా ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో అవినీతి రాజ్యమేలిందని, కుటుంబ పాలన సాగుతోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిగా అవకాశం పొందిన కేసీఆర్ ప్రజలకు ఎంతమాత్రం అందుబాటులో లేకుండా ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యాడని, సచివాలయానికి అసలే పోడని, ఇలాంటి ముఖ్యమంత్రి మనకెందుకన్నారు. దళితబంధు అంటూ, దళిత సీఎం అంటూ కేసీఆర్ దళితులను మోసం చేశారని, తాము మాత్రం మాదిగలకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మాదిగల న్యాయమైన డిమాండ్‌పై సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం నడుస్తుందని, అది వారికి అనుకూలంగా వచ్చేందుకు తాము కూడా అండగా ఉంటామన్నారు. ప్రజా బలమే ఉంటే ఈటల రాజేందర్ గజ్వేల్‌కు వస్తుండనగానే కామారెడ్డికి ఎందుకు పారిపోయాడ న్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఫలితాలు ట్రైలర్ మాత్రమే నని, ఇక ముందుంది సినిమా అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, దేశంలో కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలాయని, అసమర్థులకు అవకాశం ఇస్తే దేశం అధోగతిపాలవుతుం దన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కార్బన్ కాగితాల వంటివని, వీరిద్దరితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కాంగ్రెస్ సుల్తాన్‌లను పెంచిపోషిస్తుంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ రజాకార్ల వారసులకు అండగా ఉంటుందని, వీరితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో సాధించుకున్న తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబానికి డబ్బులు సంపాదించే మిషన్‌గా తయారైందన్నారు. దుబారా ఖర్చులు చేస్తూ తెలంగాణ ప్రజలపై అప్పుల భారాన్ని మోపుతోందని, తెలంగాణను లూటీ చేసింది కాక, దేశాన్ని దోచుకోవడానికి దేశ్ కీ నేత అంటూ బయల్దేరాడన్నారు. లిక్కర్ కేసులో ఎవరినీ వదిలేది లేదని, ఇది నా గ్యారంటీ అన్నారు.

## రాజ్యాంగంలో న్యాయవ్యవస్థకు ముఖ్య ప్రాముఖ్యత

(మొదటిపేజీ తరువాయి)



యువతకు అవకాశం కల్పించవచ్చు. ప్రతిభావంతమైన యువతను దీనికి ఎంపిక చేసి న్యాయమూర్తులుగా తీర్చిదిద్దవచ్చు. ఇది కిందిస్థాయినుంచి ఉన్నతస్థాయి వరకు వారి ప్రతిభను పెంపొందించగలదు' అని సూచించారు. అల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీస్ రూపకల్పన న్యాయప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక మార్గమని ఆమె అన్నారు. ఇది ప్రతిభ, పోటీతత్వం, పారదర్శకమైన ప్రక్రియద్వారా న్యాయమూర్తులను నియమించే వ్యవస్థను రూపొందించడమే అవుతుందన్నారు.

**కోర్టుకెళ్లేందుకు వెరవొద్దు: సిజెఐ**

సుప్రీంకోర్టు ప్రజల న్యాయస్థానంగా పని చేసిందని ఈ కార్యక్రమంలో ప్రసంగించిన సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లడానికి భయపడరాదని, అలాగే చివరి పరిష్కారంగా భావించవద్దని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను, ప్రక్రియల ద్వారా రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి రాజ్యాంగం మనకు ఎలా అవకాశం కల్పిస్తుందో అలాగే వ్యవస్థాపిత సూత్రాలు, ప్రక్రియల ద్వారా అనేక వైరుధ్యాలను పరిష్కరించుకోవడానికి న్యాయవ్యవస్థ మనకు తోడ్పడుతుందని ఆయన అన్నారు. 'ఈ విధంగా దేశంలోని ప్రతికోర్టులో ఉండే ప్రతి కేసు కూడా రాజ్యాంగ పరిపాలనకు పొడిగింపే అవుతుంది' అని చంద్రచూడ్ అన్నారు. గత 70 ఏళ్లుగా భారత సర్వోన్నత న్యాయస్థానం ఒక ప్రజాకోర్టుగా పని చేసిందని, ఈ వ్యవస్థ ద్వారా తమకు న్యాయం లభిస్తుందన్న నమ్మకంతో వేలాది మంది దీని తలుపులు తట్టారని ఆయన అన్నారు. అక్రమ అరెస్టుల్లో జవాబుదారీ తనం, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ, నిర్బంధ కార్మికుల హక్కులు, సామాజిక రుగ్మతల నిర్మూలన, గిరిజన భూముల రక్షణ.. ఇలా వివిధ అంశాల కోసం సామాన్య పౌరులు కోర్టును ఆశ్రయించారని చంద్రచూడ్ వివరించారు. ఈ ఉదంతాలన్నీ కేవలం కోర్టు గణాంకాల్లో సమాచారం మాత్రమే కాదని, సుప్రీంకోర్టుపై ప్రజలకున్న విశ్వాసాన్ని ఇవి ప్రతిబింబిస్తాయన్నారు. తీర్పుల ద్వారా న్యాయాన్ని అందించడమే కాకుండా పౌర కేంద్రీకృత విధానాల రూపకల్పనకూ సుప్రీంకోర్టు నిరంతరం కృషి చేస్తోందని సిజెఐ చెప్పారు. ఫలితంగా కోర్టులు, ప్రజల మధ్య అనుసంధానం పెరిగేలా చూస్తున్నామన్నారు. ప్రజలు కోర్టులకు వెళ్లడానికి జంకవద్దని, అలాగే చివరి ప్రయత్నంగాను భావించవద్దన్నారు. తమ హక్కులను పరిరక్షించుకోవడానికి ఇదే సరయిన వేదిక అని ప్రజలు భావించేలా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్. సంజీవ్ ఖన్నా, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టు ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే కన్నీళ్ల రాజ్యమే



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26 (మనం న్యూస్): ఇందిరమ్మ రాజ్యమంటే కన్నీళ్ళ రాజ్యమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ఆగమైతే గోస పడుతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కెసిఆర్ మాట్లాడుతూ వేములవాడ చాలా చైతన్య వంతమైన, మేధావులు ఉన్న ప్రాంతమన్నారు.75ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రావాల్సి ఉందని,ప్రజాస్వామ్య పద్ధతిలో పరిణతి వచ్చిన దేశమే అభివృద్ధి చెందుతుందన్నారు. రాయి ఏదో, రత్నం ఏదో ప్రజలే నిర్ణయించుకోవాలని తెలిపారు. ఎన్నికలు రావడం పోవడం సాధారణమని, ఎన్నికలు పూర్తి కాగానే అంతా అయిపోయిందనుకుంటారని, కానీ అసలు కథ ఇక్కడే మొదలవుతుందన్నారు. వేములవాడ గెలిచిన అభ్యర్థి పార్టీయే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.ఓటు వజ్రాయుధమని,5 ఏళ్ల వేములవాడ భవిష్యత్తు ను నిర్ణయిస్తుందన్నారు.ఈ ప్రాంతముతో తనకు అనుభందం ఉందని,వేములవాడ రాజన్న ఆలయములోనే తన పెళ్లి జరిగిందని కెసిఆర్ గుర్తు చేసుకున్నారు. రమేష్ బాబు చాలా గొప్ప వ్యక్తి అని, కోర్టు కేసుల వల్ల అభ్యర్థిని మార్చడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని, ఉన్న తెలంగాణ ను ఊడ గొట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. వేములవాడలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశామని, అమ్మ ఒడి వాహనాలు పెట్టి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు చేసి మాతా శిశు మరణాలు తగ్గించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారని, ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్ టి ఆర్ తెలుగుదేశం పార్టీ ఎందుకు వచ్చిందని కెసిఆర్ ప్రశ్నించారు. లక్ష్మి నరసింహ రావు గెలిస్తే రైతు బంధు 15 వేలకు పెంచుతామని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేసి భూమాత పోర్టల్ ను పెడతామంటున్నారని, అది భూ మాతనా,భూ మేతనా అని విమర్శించారు.ధరణి రద్దు అయితే దళారీలు పెరుగుతారని, ఈ విషయాల మీద గ్రామాల్లో చర్చ చేయండని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే ఇక్కడ జరగాల్సిన అభివృద్ధి పూర్తి చేద్దామన్నారు. మూల వాగును అభివృద్ధి చేస్తామని, కలికోట సూరమ్మ వాగు పనులు పూర్తి చేస్తామన్నారు. దీంతో పాటు రాజన్న ఆలయాన్ని ఇప్పటికే అభివృద్ధి చేసుకున్నామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని కెసిఆర్ వ్యాఖ్యానించారు. అభివృద్ధిని చూసి ఓట్లు వేయండని పిలుపునిచ్చారు. లక్ష్మి నరసింహ రావు యువకుడు, వేములవాడ ముఖ చిత్రాన్ని ఖచ్చితంగా మార్చుతాడని నమ్మకం ఉందన్నారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి చల్మెడను అశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## కొట్లాడేటోనికే కత్తియ్యాలే

(మొదటిపేజీ తరువాయి)



రామలింగారెడ్డి మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో నోటికి వచ్చిన వాగ్ధానాలు, ఇష్టమొచ్చిన మాటలతో గద్దెనెక్కితే మూడేళ్లలో ఏకాణ పని జరగలే. అసలప్పుడే నేనొస్తే ఈ కథనే ఉండకపోవు... ఎవ్వరికీ అన్యాయం చేయని, గర్వంలేని వ్యక్తి కేపీఆర్‌ను గెలిపియ్యాలన్నారు. ఇన్నేళ్లలో ఎప్పుడైనా దుబ్బాకలో కత్తిపోట్ల రాజకీయాలున్నాయా..? మేమే చేయాలనుకుంటే అంతకంటే పెద్ద కత్తులున్నాయి... పద్ధతి కాదని మర్యాద పాటిస్తున్నాం. దేవుడి దయతో మళ్లీ మన ముందుకు వచ్చిన కేపీఆర్‌ను గెలిపించాలన్నారు. అసైన్డ్ భూములను గుంజుకుంటామనే మాట ఉత్తదే. గుంజుకోవడం కాదు.. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులనే కల్పిస్తామన్నారు. దుబ్బాకలో నిలబడుతా అని ప్రభాకర్‌రెడ్డి అడుగలే.. దుబ్బాక హాలత్ మారాలంటే నువ్వే వెళ్లాలని నేను జెప్పినా...ప్రభాకర్‌రెడ్డి గెలిచిన నెల రోజుల్లో దుబ్బాక రెవెన్యూ డివిజన్ అయితది, మీరు కోరినట్లు ఆయా మండలాలల్లో డిగ్రీ కళాశాలలు మంజూరైతాయన్నారు. ఒకనాడు గుక్కెడు తాగునీళ్లకు ఏడ్చిన దుబ్బాకలో కూడవెల్లి ఎండాకాలంలో పరుగులు తీస్తుందన్నారు. రేకులకుంట మల్లన్న, కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. కేంద్రంలోని బీజేపి సర్కార్ 157 మెడికల్ కళాశాలలు ఇస్తే తెలంగాణకు ఒక్కటియ్యలే.. జిల్లాకో నవోదయ పాఠశాల ఇవ్వాలని ప్రకటనలోనే ఉన్నా ఒక్కటియ్యలే. అలాంటి బీజేపికి ఒక్క ఓటు కూడా ఎందుకెయ్యాలె అన్నారు. ధరణి పోర్టల్‌తో భూములన్నీ సురక్షితంగా ఉన్నాయి. ఎద్దు, ఎవుసం తెలువని రాహుల్‌గాంధీ ఏమేమో మాట్లాడుతుండు... పొరపాటు చేసి ఇంకో పార్టీకి ఓటేస్తే పదేండ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్‌లను రూ.5 వేలకు పెంచుతాం, రైతుబంధును ఎకరాకు రూ.16 వేలు చేస్తామన్నారు. రైతుబంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మూడు గంటల విద్యుత్ చాలని రేవంత్‌రెడ్డిలను నమ్మి ఓటేస్తే మళ్లీ చీకట్లు వస్తాయన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నది

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం జరిగిన బైక్ ర్యాలీలో వారు పాల్గొన్నారు. సత్తుపల్లి నుంచి ప్రారంభమై వచ్చిన బైక్ ర్యాలీ ఎర్రుపాలెం మండలం గుంటుప ల్లి గోపారం గ్రామంలో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘనం గా స్వాగతం పలికారు. వేలాది వాహనాలతో బైక్ ర్యాలీ గుంటుపల్లి గోపారం నుంచి బనిగండ్లపాడు, ఎర్రుపాలెం, మీనవోలు, దెందుకూ రు, మధిర, ఆత్కూరు క్రాస్ రోడ్డు, ఆత్కూరు, కలకోట సిరిపురం గ్రామాల మీదుగా బోనకల్ క్రాస్ రోడ్డు చేరుకొని అక్కడినుంచి వైరా నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాబలాన్ని నమ్ముకుంటే బిఆర్ఎస్ పాలకులు ఎన్నికల్లో నోట్ల కట్టల సంచులను నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. పది సంవత్సరాలుగా ప్రజల సంపదను దోపిడీ చేసిన బిఆర్ఎస్ పాలకులు ఈ ఎన్నికల్లో డబ్బులను వెదజల్లి మరో ఐదు సంవత్సరాలు దోపిడీ చేయాలని చూస్తున్నారని, వారి ఆటలకు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కళ్లెం వేయాలని కోరారు.

**వ్యవసాయ పారిశ్రామికంగా మధిరను అభివృద్ధి చేస్తా**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గాన్ని వ్యవసాయ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఇక్కడ యువతకు ఉపాధికి పెద్దపీట వేస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. మధిర ప్రజల ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. మధిరను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పుతానని చెప్పారు, విద్య వైద్య సంస్థ లను ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. మధిరకు నిధులను వరదలా పారించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మధిర క్రియాశీలక పాత్ర పోషిస్తుంద ని ఆ భూమిక పోషించే వారికి ఓట్లు వేయాలన్నారు.

**భట్టిని గెలిపించండి: తుమ్మల**

రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కానున్న మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్కను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు మార్పుకు నాంది కావాలన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని అన్నారు.

**మీ గుండెల్లో ఉన్న భట్టిని గెలిపించండి: పొంగులేటి**

మధిర ప్రజల గుండెల్లో ఉన్న సిఎల్పీ నేత కాంగ్రెస్ అభ్యర్థి బట్టి భట్టి విక్రమార్క చెయ్యి గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు ఇచ్చారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ సంపద కేసీఆర్ కుటుంబం పాలైందన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలను అడి యాసలు చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియం లో జరిగే కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పెద్ద ఎత్తున మధుర ప్రజలు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకారమైన తర్వాత ఆరు గ్యారెంటీల హామీల అమ లుకు తొలి క్యాబినెట్ అక్కడే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించి న ఆరు గ్యారెంటీలను కచ్చితంగా 100 రోజుల్లో అమలుచేసి చూపిస్తా మని చెప్పారు.

## ఒక్కసారి ఆలోచించండి..





న్యూఢిల్లీ, నవంబర్ 26: సరిగ్గా 15ఏళ్ల క్రితం ఇదే రోజున భారత్ అత్యంత హేయమైన ఉగ్రదాడిని ఎదుర్కొందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. ఆ దాడి నుంచి కోలుకుని ధైర్యంగా ఉగ్రవాదాన్ని అణచివేయడం భారత్ సామర్థ్యానికి నిదర్శనమని తెలిపారు. ముంబై ఉగ్రదాడి జరిగి 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ నాటి సంఘటన గురించి ప్రధాని మోడీ 107వ 'మన్ కీబాత్'లో ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సంఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. ఈ దాడిలో అమరులైన వారి త్యాగాలను దేశం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. కానీ ఆ ఉగ్రదాడి నుంచి దేశం పూర్తి సామర్థంతో కోలుకుని ధైర్య సాహసాలతో ఉగ్రవాదాన్ని అణచివేస్తోందని ప్రధాని మోడీ అన్నారు.

**బెజ్జిపురం యూత్ క్లబ్ సేవలు ప్రశంసనీయం**

నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. ఒక వ్యక్తికి మనం నైపుణ్యంలో శిక్షణ ఇస్తున్నామంటే.. వారికి ఉపాధి కల్పిస్తున్నట్టేనని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా గత నాలుగు దశాబ్దాలుగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్ క్లబ్ సేవలను ప్రధాని ప్రశంసించారు.

మేకిన్ ఇండియాకు మద్దతు పెరిగింది. దేశ ప్రజలంతా తమ విధులను సరిగా నిర్వహించడం వల్ల దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్ల వచ్చని ప్రధాని తెలిపారు. గత పండగ సీజన్లో దేశంలో స్థానిక ఉత్పత్తులకు సంబంధించి రూ.4 కోట్ల వ్యాపారం జరిగిందని అన్నారు. అలాగే పండగసీజన్ కొనుగోళ్లలో ఎక్కువగా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం డిజిటల్ చెల్లింపుల్లో దేశం సాధించిన పురోగతికి తార్కాణమని ప్రధాని పేర్కొన్నారు.

**వెడ్ ఇన్ ఇండియా**

దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాల వారు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని ప్రధాని ప్రస్తావించారు. 'ఈ పెళ్లిళ్ల సీజన్‌లో దేశ వ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెళ్లి షాపింగ్‌లో స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు నా విజ్ఞప్తి. చాలా కాలంగా వివాహం కోసం ఇతర దేశాలకు వెళ్లడం నన్ను కలవరపెడుతోంది.

దీని గురించి నా కుటుంబ సభ్యులతో (దేశ ప్రజలు) కాకపోతే ఇంకెవరితో చెప్తాను. విదేశాల్లో పెళ్లి చేసుకోవడం అవసరమా? దాని గురించి మీరంతా ఒకసారి ఆలోచించాలి. పేద కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు 'లోకల్ ఫర్ వోకల్' ప్రాధాన్యం గురించి చెబుతున్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకునే ఉన్నత కుటుంబాల వారు దీని గురించి ఆలోచించాలని నా విజ్ఞప్తి. మీరు భారత్‌లో వివాహాలు చేసుకోవడం వల్ల లోకల్ ఫర్ వోకల్‌కు ఎంతో మద్దతు ఇచ్చినట్టు అవుతుంది' అని ప్రధాని తెలిపారు.

**ప్రతి జిల్లాలో అమృత్ సరోవర్‌లు**

ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్లలో నీటి ఎద్దడి కూడా ఒకటి. ప్రజలంతా సమష్టిగా కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చనేందుకు ఉదాహరణ గుజరాత్ లోని అమ్రేలిలో నిర్మించిన సరోవర్. వీటిని దేశంలోని ప్రతి జిల్లాలో నిర్మించాలని ప్రధాని మోడీ కోరారు. నవంబరు 26కు మరో ప్రాముఖ్యత కూడా ఉందని మోడీ గుర్తు చేశారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. '2015లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాలను మనం నిర్వహించుకున్నాం. అప్పుడే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలనే ఆలోచన వచ్చింది. దాన్ని అమలు చేశాం' అని ప్రధాని వెల్లడించారు.



## దొర పాలన పోయి ప్రజా పాలన రావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎవరికి దోచి పెట్టడానికో అర్థం చేసుకోవచ్చన్నారు. నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామన్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా కేసీఆర్ సర్కార్ దోచుకున్న సొమ్మును రికవరీ చేసి పేదలకు పంచుతామన్నారు. బిఆర్ఎస్, బీజేపి, ఎంఐఎంలు ఒక్కటేనని, బీజేపిని కేసీఆర్‌తో సహా ఎవరు ప్రశ్నించినా వారిపై ఐటి దాడులుండవు, ఈడి కేసులుండవు... ఇదంతా మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమన్నారు. అదే నేడు బీజేపిని ప్రశ్నిస్తే ఇప్పటికి 24 కేసులు నమోదు చేశారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు అండగా బీజేపి కేంద్రంలో బీజేపికి అండగా జిఎస్‌టి, పెద్దనోట్ల రద్దు, రైతులను ముంచే నల్ల చట్టాలకు కేసీఆర్ సర్కార్ మద్ధతివ్వలేదా అన్నారు. తెలంగాణలో గెలుస్తున్నాం.. రేపు ఢిల్లీ గద్దెపై కూడా జెండా జెండా పాతుతామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అధికారంలోకి రాగానే ముమ్మాటికీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు అండగా ఉండడంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ముమ్మాటికీ చేసితీరుతామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు అందిస్తామన్నారు.

## సొరంగం రెస్క్యూ ఆపరేషన్‌లో సైన్యం ఎంట్రీ

ఉత్తరకాశీ, నవంబర్ 26 : ఉత్తరకాశీ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను కాపాడే ఆపరేషన్లో భారత సైన్యం ఎంట్రీ ఇచ్చింది. సొరంగంలో ఇరుక్కుపోయిన ఆగర్ యంత్రం భాగాన్ని బయటకు తొలగించే పనుల్లో సైన్యం నిమగ్నమైంది. ఇందుకు ఆర్మీ తమ పరికరాలను కొండ పైభాగానికి తరలిస్తున్నారు. 800 ఎంఎం ఇనుప పైపును డ్రిల్లింగ్ చేసి, ఇన్సర్ట్ చేస్తున్న ఆగర్ మిషన్ బ్లేడ్లు శనివారం శిథిలాలలో చిక్కుకున్నాయి. దీంతో యంత్రం ధ్వంసమైంది. ఫలితంగా సొరంగానికి పైనుంచి తవ్వకాలు జరిపి, బాధితులను చేరుకునే మార్గాన్ని సిద్ధం చేస్తున్నారు. సొరంగంలో ఇరుక్కుపోయిన ఆగర్ యంత్రం భాగాన్ని తొలగించేందుకు హైదరాబాద్ నుంచి ప్లాస్మా కట్టర్ను విమానంలో తీసుకువచ్చారు. ఆగర్ యంత్రం భాగాలను తొలగించే పనిలో సైన్యం నిమగ్నమైంది. ఉత్తరాఖండ్, ఉత్తరకాశీ జిల్లాలోని సిల్క్యారాలో సొరంగం కుప్పకూలింది. ఈ ఘటనలో 41 మంది కార్మికులు అందులోనే చిక్కుకుపోయారు. వారిని బయటకు తీసుకురావడానికి గత 15 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. ఆగర్ యంత్రం ధ్వంసం కావడంతో సొరంగానికి పైనుంచి తవ్వకాలు జరిపి, బాధితులను చేరుకునే మార్గాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ కారణంగా కార్మికులను రక్షించడానికి కొన్ని వారాలు పట్టవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# ఎవరెన్ని కుట్రలు పన్నినా ఎగిరేది గులాబీ జెండానే

- రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి



తిమ్మాపూర్, నవంబర్ 26 (మనం న్యూస్):ఎవరెన్ని కుట్రలు పన్నినా...ఎగిరేది గులాబీ జెండానే అనిరాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్ గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ అభ్యర్థి డా.రసమయి బాలకిషన్ విస్తృతంగా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రసమయికి మంగళహారతులు, డప్పు చప్పుళ్లతోఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూమహాత్మానగర్ గ్రామ పంచా యతీ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ పంచాయతీ ఏర్పా టుకు విశేష కృషి చేయడంతో సాధ్యమైందని, గ్రామాలలో మౌలిక వసతులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, మురికి కాలువల నిర్మాణం, రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, అన్ని కుల సంఘ భవనాల నిర్మాణంతో పాటు ప్రజా సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధిలో ప్రగతి సాధించినందుకు గాను తిమ్మాపూర్ మండలానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు ధన్యవాదాలు తెలిపారు. రసమయి బాలకిషన్ రెండుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచి మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో నియో జకవర్గాన్ని అగ్రస్థానంలోనిలబెట్టారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా, మానకొండూరు గడ్డమీద ఎగిరేది గులాబీ జెండా మాత్రమే అని అన్నారు. 3వ సారి కూడా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రసమయి విజయం సాధిస్తే క్యాబినెట్ మంత్రి పదవి కూడా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనితో నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, సమస్యలను పరిష్క రించి మరింత అభివృద్ధి జరిగే విధంగా కృషి చేయ డానికి గాను ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్ ను అధిక మెజార్టీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తిమ్మాపూర్ సర్పంచ్ దుండ్ర నీలమ్మ- రాజయ్య మాట్లాడుతూ... తిమ్మాపూర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తిమ్మాపూర్ కు జాతీయ స్థాయిలో అవార్డు సాధించిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కె దక్కుతుందని అని కొనియాడారు. కుల మతాలకతీతంగా సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన రసమయి బాలకిషన్ మరొక్కసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి అక్కున చేర్చుకుని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకుగాను పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియో జకవర్గంలోని ఆయా గ్రామాలలో మౌలిక వసతులు ఏర్పాటు, ప్రజా సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలోఅనేక అభివృద్ధి పనులను చేపట్టి విశేష ప్రగతినిసాధించామన్నారు. సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను ఆయా గ్రామాలలో80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశానని, ఈసారి కూడా మళ్లీ ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే వంద శాతం అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి-రవీందర్, తిమ్మాపూర్ సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య, తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, వైస్ ఎంపీపీ ఎల్ వీరారెడ్డి, బిఆర్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ నాయిని వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాతంగి స్వరూప- లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఉల్లెంగల ఏకానందం, కుంట రాజేందర్ రెడ్డి, సల్ల రవీందర్, ఎడ్ల నారాయణరెడ్డి, ఎడ్ల ప్రభాకర్ రెడ్డి, రామంచ రామ్ రెడ్డి, ఉప సర్పంచులు మడుపు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపతిరెడ్డి లతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి బీసీ జనగణనపై ప్రకటన చేయాలి



కరీంనగర్,నవంబర్26 (మనంన్యూస్):కరీంనగర్లో జరిగే సభలో బీసీ జనగణన చేస్తామని ప్రధానమంత్రిచే స్పష్టమైన ప్రకటన చేయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు బీజేపీ పార్టీని కోరారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి ని చేస్తామన్న నిర్ణయాన్ని స్వాగతిస్తామని కానీ ఇదే సర్వరోగ నివారిణి కాదని అన్నారు.బీసీ ముఖ్యమంత్రి ఉన్న అధికారం మాత్రం కేంద్రం పెద్దల చేతిలో ఉంటుందని తెలిపారు.చట్ట సభల్లో బీసీలకు యాభై శాతం రిజ్వేషన్లు ఉంటే బీసీలదే అధికారం ఉంటుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు పెట్టినా అందులో బీసీ మహిళల వాట స్పష్టంగా తెలుపలేదని దీనివల్ల అగ్రవర్ణ మహిళలకే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జరిపి జనా భా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేస్తూ బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు .బీజేపీ పార్టీకి నిజంగా బీసీల పై ప్రేమ ఉంటే మాట ఇస్తే తప్పని ప్రధానమంత్రి చే బీసీ జనగణన చేస్తామని మాట ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లోబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళి, యువజన సంఘం జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, మంద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మరొక్కసారి ఆశీర్వదించండి



సిర్పూర్టి నవంబర్26(మనం న్యూస్)మూడు సార్లు ఎమ్మెల్యే గా సేవ చేసే అవకాశం ఇచ్చిన సిర్పూర్ నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని సిర్పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సిర్పూర్ టీ మండలం లోని చీలపెల్లి గ్రామంలో పర్యటించి ప్రచారంలో పాల్గొన్నా రు.ప్రచారంలోభాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారికిగ్రామస్తులు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.ప్రచారంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు..అనంతరం గ్రామస్తులతో సమావేశమైన కోనేరు కోనప్ప మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను, తన కుటుంబం నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం సేవచేసెందుకు సిద్ధంగా ఉన్నామని, కెసీఆర్ సర్కార్ హయాంలో ప్రతీ పేదింట మేలు జరిగిందన్నరు. ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్‌లో పోలీసుల ఫాగ్ మార్చ్



రామకృష్ణాపూర్,నవంబర్ 26 (మనం న్యూస్):రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆర్కే ఫోర్ గడ్డ,అబ్రహంనగర్,అంబేద్కర్ నగర్,రాజీవ్ చౌక్, భగత్ సింగ్ నగర్,గంగా కాలనీ,షిర్కే క్వార్టర్స్ ,సూపర్ బజార్ ఏరియాల్లో ఏసిపి సదయ్య ఆధ్వర్యంలో ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగిం చేసుకోవాలని జార్ఖండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కు ను వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, తాన్హాజీ,మందమర్రి ఎస్ఐ చంద్రకు మార్,హరిశేఖర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అధర్మంపై ధర్మ యుద్ధం చేసే సమయం వచ్చింది

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 26(మనంన్యూస్): అధర్మంపై ధర్మ యుద్ధం చేసే సమయం వచ్చిందని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఆదివారంగోదావరిఖనిలోని 44, 43,32 డివిజన్ లో రాజ్ ఠాకూర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలను కలసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి అప్పుల ఊబిలో చిక్కుకుందని సీఎం కేసీఆర్ అసత్యపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సింగరేణి నష్టాల్లో ఉన్నప్పుడు బిఎఫ్ఆర్ నుండి బయటకు తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అలాగే రామగుండం కార్పొరేషన్ కు వందల కోట్లు ఇస్తున్నామని ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి చెప్పలేక పోయారన్నారు. రామగుండం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆశాజ్యోతి కేసీఆర్

- కేసీఆర్ చేతుల్లోనే రాష్ట్రం సుభిక్షం
- కోట్లాది రూపాయలతో రామగుండం అభివృద్ధి
- రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని,నవంబర్ 26(మనంన్యూస్) :రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తూపేదల పాలిట ఆశాజ్యోతిగా సీఎం కేసీఆర్ నిలిచారని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29వ, 37 వ డివిజన్లో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను అదేవిధంగా బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం చీకటిమయమైందని అన్నారు. ఎటువంటి సంక్షేమం లేకుండా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రైతుబంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదిముభారక్, ఆసరా పెన్షన్ తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారన్నారు. సింగరేణి సంస్థలో వారసత్వపు హక్కును పునరుద్దరించిన ఘనత సిఎం కెసిఆర్ దేనని ఆయన అన్నారు. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. స్థానిక ప్రజానీక ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా కార్పొరేట్ వైద్యం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన సంక్షేమ అందించడానికి మేనిఫెస్టోను విడుదల చేశారని తెలిపారు.మంచి చేసే నాయకుడికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఇంతటి గొప్ప పాలన చేస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ కి రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని,కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, కొమ్ము వేణు, నాయకులు సిరికొండ విజయ్, చెలుకలపల్లి శ్రీనివాస్, సురేష్,నూనె శరత్,నీలారపు రవి,పర్లపల్లి బాబు,మైస రవి, ఏంటి బాబా, రవి శ్రీకాంత్ కిషోర్, తిరుమల్ శ్రీను సాగర్, చింటూ పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



శంకరపట్నం నవంబర్26(మనం న్యూస్):శంకరపట్నం మండలం కొత్తగాట్టు గ్రామంలో అరెపల్లీ మోహన్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని నమూనా బ్యాలెట్ పేపర్ తో ఎన్నికల ప్రచారం నిర్వహించి మానకొండూర్ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ కి ఓటు వేసి గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఇంటంటికి వివరించారు.కరోనా వాక్సిన్, ప్రతినెలా 5 కిలోల బియ్యం అలాగే 2023 నుండీ 2028 వరకూ ప్రతి నెలకు 5 కిలోల బియ్యం ఇవ్వటం అలాగే ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కిసాన్ సమ్మాన్ నిది కింద మూడు విడుతల 2000 చొప్పున సంవత్స రానికి 6000 రైతులకు బ్యాంక్ అకౌంట్ జమా చేయడం అలాగే బిజెపి మెనిపోస్టు ప్రతీ క్వింట వడ్లకు 3100 రూపాయల చొప్పున మరియు ఉచిత విద్య వైద్యం ఎరువుల పై సబ్సిడీ 4 సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధగొని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మూర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉమోతల ఇంద్రాసేన రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, కత్తర సంజీవ్, నల్ల భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మడ్డి సంతోష్, బూత్ అధ్యక్షులు కొరెం ఆది రెడ్డి,రామగిరి సంపత్, అంబల సురేష్, కొడురి నరేష్, మోర సమ్మయ, అంబాల్ మహేష్, కొయ్యడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు



లక్షెట్టిపేట్, నవంబర్ 26, (మనం న్యూస్):అభివృద్ధి, సంక్షేమం బీ ఆర్ ఎస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ ప్రజలందరూ పేకాట, కబ్జాదారుల కు ఓటు వేస్తే సమాజానికి నష్టం జరుగుతుంది అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటి కి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం కల్యాణ లక్ష్మీ ,షాధి ముభారక్, వృద్దాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, రైతు బందు, రైతుబీమా లాంటి సంక్షేమ పథకాలు అందించడంలో బీఆర్ఎస్ ముందంజలో ఉందన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ కు ఓటు వేసి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేసి తెలంగాణ ను బంగారు తెలంగాణ గా మార్చుకుందాం అని వివరించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ కాంతయ్య మాట్లాడుతూప్రజల కోసం పనులు చేయకపోతే చెప్పుతో కొట్టండన్నారు.బీఆర్ఎస్ నాయకులు ప్రజల చెప్పు చేతులలో ఉంటున్నారని, నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సేవ చేయకపోతే గళ్ళపట్టి అడగండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య,వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య,మాజీడీసీ ఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీని వాస్, మున్సిపల్ కౌన్సిలర్లు సురేష్ నాయక్,సజ్జు,గొడిసల లక్ష్మీ,చాతరా జు రాజన్న,సాయిని సుధాకర్,పీఏసీఎస్ డైరెక్టర్ కాసు సురేష్,కొత్త వెంకటేస్వారులు,మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

రామకృష్ణాపూర్,నవంబర్ 26 (మనం న్యూస్):చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.18వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి గంటలమ్మా మూర్తి ఆధ్వర్యంలో బిజోన్ సెంటర్ రాంనగర్ లో బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ,ప్రచారం నిర్వహించారు,బాల్క సుమన్ చెన్నూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, బిఆర్ఎస్ మే నిఫెస్టో పథకాలను వివరించి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి బాల్క సుమన్ నుభారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్,ఇంఛార్జి కొండ కుమార్, మంద హేమంత్,పసిగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థులను ఓడించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి



జమ్మికుంట, నవంబర్ 26 (మనం న్యూస్)ప్రజల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ మతోన్మాద పాసిస్ట్ విధానాలు అనుసరిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న బిజెపి అభ్యర్థులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో సిపిఎం రాజకీయ విధానాన్ని తెలిపే కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాలలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ రంగం విమానాశ్రయాలను అనిల్ అంబానీ, అదానిలకు, అప్పనంగా అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు వినియోగిస్తున్న పప్పు, పాలు,నూనె తదితర నిత్యావసర సరుకుల ధరలపై జిఎస్టి పన్నులు వేసి ప్రజానీకాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఇప్పటికే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి ప్రతి పేద కుటుంబంలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. మణిపూర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలను చిత్రహింసలకు గురిచేస్తూ నగ్నంగా ఊరేగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నడ్డి విరిచే విధంగా నూతనంగా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి ఢిల్లీ కేంద్రంలో వేలాది మంది రైతుల ప్రాణాలను బలిగొన్నారని, రైతుల పై అక్రమ కేసులు బనాయించి,చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాములు, దండిగారి సతీష్, తిప్పర బోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వినోద్‌ను గెలిపించాలని ప్రచారం



బెల్లంపల్లి, నవంబర్ 26 (మనం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు మునిమంద రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం 22 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని తెలుపుతూ ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినా ప్రజలకు చేసిందేమీ లేదని, నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే కనిపిస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి వినోద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## దుడ్డెల వెంకటయ్య మృతి సిపిఐకి తీరని లోటు

- సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, నవంబర్ 26 (మనం న్యూస్):సిపిఐ మొదటి తరం నాయకులు దుడ్డెల వెంకటయ్య మృతి చెందడం పార్టీకి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేగొండ గ్రామానికి చెందిన దుడ్డెల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా, సిపిఐ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ స భ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, మండల సహాయ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని పటేల్,అందె చిన్నస్వామి, సుందరగిరి సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, నవాబు పేట ఉప సర్పంచ్ ఎలగందుల రాజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని పటేల్, చాడ శ్రీధర్ రెడ్డి, బూడిద సదాశివ నాయకులు విలాసాగరం అంజయ్య, తమ్మిశెట్టి రవీందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీడుతున్న గులాబీ రేకులు

- కరీంనగర్‌లో బిఆర్‌ఎస్‌కు గట్టి షాక్
- వాసాల రమేశ్ సహా బిఆర్‌ఎస్‌ను వీడిన పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు
- తరుణ్ చుగ్ సమక్షంలో కాషాయ తీర్థం పుచ్చుకున్న 500 మంది నాయకులు



కరీంనగర్, నవంబర్ 26 (మనం న్యూస్):కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ఆ పార్టీని వదిలి బిజెపిలో చేరుతున్నారు. గత కొద్దిరోజులుగా పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరగా, తాజాగా కొత్తపల్లి మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు సహా వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బిజెపిలో చేరారు. వీరిలో పద్మశాలి నేత, మాజీ ఎంపిపి, కౌన్సిలర్ వాసాల రమేశ్, ఇద్దరు మాజీ సర్పంచులు సహా పలువురు గులాబీ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడారు. కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ సమక్షంలో వీరంతా కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. వాసాల రమేష్ తోపాటు 12వ వార్డు కౌన్సిలర్ వేముల కవితా చంద్రశేఖర్, 9వ వార్డు కౌన్సిలర్ స్వర్గం వజ్రాదేవి నరసయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమటం రాజేశం సహా 500 మంది బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్‌కు మద్దతుగా బిజెపిలో చేరారు. తాజా పరిణామాలతో బిఆర్ఎస్ శిబిరంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితి నెలకొంది. ఒకటి రెండు రోజుల్లో నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ముఖ్య నేతలు బిజెపిలో చేరే అవకాశం ఉందని కాషాయ వర్గాలు తెలిపాయి. మరోవైపు బావుపేట్ సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్ దంపతులతోపాటు బద్దిపల్లి సర్పంచ్ రాచమళ్ళ మధు సైతం బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరితో పాటు సందీప్ రాజు గోలి, ఉప్పు నరేందర్, కొమ్ము కిట్టు, సుమన్ మునగాలా, జిందం సుకుమార్, గాండ్ల రమణ, దీకొండ రాజేందర్ సహా వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరిని సాదరంగా ఆహ్వానించిన బండి సంజయ్ కాషాయ కండువా కప్పి బీజేపీలో చేర్చుకున్నారు. ఈ చేరికల కార్యక్రమంలో



బిజెపి పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్, జిల్లా ప్రధాన కార్య దర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరటాల శివరామ య్య, కరీంనగర్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్రోళ్ల ప్రదీప్ భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి ముత్తునూరి హరీష్ కొత్తపల్లి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపు మునీందర్ రెడ్డి, పట్టణ యు వమోర్చా అధ్యక్షుడు మహేశుని హరిబాబు, గొల్లపల్లి మల్లికార్జున్, ఎడ్ల శ్రావణ్, రాచకొండ శ్యామ్, ప్రవీణ్, శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### మా మద్దతు మీకేనంటున్న యాదవ సంఘం నేతలు

కరీంనగర్ యాదవ సంఘం నేతలు ఈరోజు ఉదయం పెద్ద ఎత్తున తరలివచ్చి బండి సంజయ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ప్రజల కోసం పోరాటాలు చేస్తూ, కరీంనగర్ గౌరవాన్ని ఇనుమడింపజేసిన బండి సంజయ్‌కు ఈ ఎన్నికల్లో మద్దతిస్తున్నట్లు పేర్కొంటూ పుష్ప గుచ్చం అందజేసి సంఘీభావం ప్రకటించారు.

## అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పథకాలు అమలు

- దుదిల్ల శ్రీధర్ బాబు



మంథని,నవంబర్26,(మనంన్యూస్):మంథని మండలములోని,బిట్టుపల్లి,గద్దలపల్లి,ధర్మారం,చిన్నఓదాల,గోపాల్ పూర్ గ్రామాలల్లో ఏఐసీసీ సెక్రెటరీ,మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం కార్నర్ సమావేశంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీదర్ బాబు మాట్లాడుతూ..బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లలో నివాసముంటూ కాంగ్రెస్ ను విమర్శించడం సరికాదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు ఇండ్లు ఏ ఒక్కరి కూడ రాలేదన్నారు.వచ్చే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు,ఇళ్ళ స్థలాలు పేద ప్రజలకు ఇస్తామన్నారు.పవర్ ప్లాంట్ లు కట్టింది కాంగ్రె స్ పార్టీ నేనని 3 గంటలు కాదు3 పంటలకు కరెంట్ ఇస్తామని ఈ సందర్భంగా శ్రీదర్ బాబు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రేషన్ కార్డులే తప్ప పదేళ్ళలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడ రేషన్ కార్డులు ఇయ్యలేదని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాల ను అమలు చేయలేదని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు.కాంగ్రెస్ హయం లో రు.185 లకే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని శ్రీదర్ బాబు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్య కర్తలు ,తదితరులు,పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా

- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్



హుజురాబాద్ టౌన్, నవంబర్ 26 (మనం న్యూస్): క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిఎస్ఐ తో పాటు వివిధ చర్చిల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వివిధ చర్చిల పాస్టర్లు ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయదని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, ఎన్ఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్, దయానంద్, ఉమేష్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే నాయకుడికి మా మద్దతు

- పదవిలో ఉన్నా లేకున్నా జడ్పీ చైర్మన్ సేవలు అమోఘం
- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య



మంథని,నవంబర్26,(మనం న్యూస్):అందుబాటులో ఉండే నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు మా మద్దతు తెలుపుతున్నామని అన్నారు.పదవిలో ఉన్నా లేకున్నా జడ్పీ చైర్మన్ సేవలు అమోఘమని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ను గెలిపించుకుంటే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమవుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ అన్నారు.ఆదివారం మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లో అగ్రకుల అభ్యర్థుల కుట్రలు ఎదురొడ్డి, అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సేవా దృక్పథానికి యావత్ దళిత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.ముఖ్యంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మంథని నియోజకవర్గ ప్రజల కోసం ఆయన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద కొనసాగిస్తున్నటువంటి సేవా పథకాలు అమోఘమని కొనియాడారు.గతంలో నిరుపేద మహిళలకు అన్నీ తనై తోడబుట్టిన అన్నగా పెళ్లిళ్లు చేసిన తీరు రాష్ట్రంలో సంచలనంగా మారిందని గుర్తు చేశారు.260 పెళ్లిళ్లలో 150 మంది దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరయాని తెలిపారు.కరోనా లాంటి కష్ట సమయంలో రక్తసంబంధీకులు దగ్గరకు రావడానికి భయపడినటువంటి తరుణంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఇంటి పెద్దగా ప్రజల బాగోగులు చూసుకున్నారని గుర్తు చేశారు.చదువుకునేటువంటి విద్యార్థి మధ్యలో చదువు ఆగకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ మొత్తం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని సొంత ఖర్చులతో అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.ఆర్థికంగా చితికిపోయి ఉన్నటువంటి దళిత వర్గాల్లో దళిత బంధు పథకం ద్వారా ఎన్నో దళిత కుటుంబాల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సంతోషాలు నింపాలని గుర్తు చేశారు.చరిత్రను విస్మరించకూడదని ఉద్దేశంతో మహనీయుల విగ్రహాలు నెలకొల్పిన ఘనత బహుజన బిడ్డ అయిన పుట్ట మధుకర్ కే సొంతమని వారు పేర్కొన్నారు.ది వ్యాంగులకు ఉపకరణాల అందించారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛనులో అవకాశం కల్పించారని తెలిపారు.ఒక్కసారి ఆశీర్వదించి ఆయనను అసెంబ్లీకి పంపిస్తే మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గణనీయంగా అభివృద్ధి చేస్తారని నమ్మకం మాకు ఉందని వారు తెలియజేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పైన అభిమానం చాటుకొని ఆయనను అసెంబ్లీకి పంపుకుందామని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ,వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుట్ల మహేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సంతోష్ మాదిగ,భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి శిలపార హరీష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బిడ్డ పుట్ట మధుకే మా మద్దతు

- మంథని అభివృద్ధికి పట్టం కడుదాం
- పుట్ట మధుకర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్




మంథని,నవంబర్26,(మనం న్యూస్) : బహుజన బిడ్డ పుట్ట మధుకే మా మద్దతు అని,మంథని అభివృద్ధికి పట్టం కడుదామని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధుకర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ పిలుపునిచ్చారు.ఆదివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సుంకరి పోతరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.గత 40 సంవత్సరాల నుంచి మంథని నియోజకవర్గాన్ని ఒకే వర్గం పాలిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని గుర్తు చేశారు.బీసీ బిడ్డ అయినా పుట్ట మధుకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటే మంథని నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ప్రజలకు పిలుపునిచ్చారు.నేటితరం యువత చరిత్ర విస్మరించవద్దని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మంథని నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు కూడా ఏర్పాటు చేశారని ఆ విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి మన తెలంగాణలో ఉందన్నారు.హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయలు పేద విద్యార్థులకు ఇచ్చి విదేశాలకు పంపడం జరుగుతుందని అన్నారు.అలాటి ఎన్నో సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు.నియోజకవర్గ ప్రజలంతా ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బహుజన బిడ్డ పుట్ట మధుకర్ ను అఖండ మెజారీతో గెలిపించుకుందామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సుంకరి పోతరాజు,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దపెల్లి మధుకర్,జక్కుల సతీష్,కాల్వ మధు,గరిగే కోటీశ్వర్,ఆకుల శ్రీనివాస్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన 30 మంది బొమ్మనపల్లి యువకులు




చిగురుమామిడి, నవంబర్ 26 (మనం న్యూస్):చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన 30 మంది యువకులు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సమక్షంలో ఆదివారం సిపిఐలో చేరారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారికి చాడ వెంకటరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చాడ మాటాడుతూ ప్రజల కోసం, దేశంలో దోపిడీ వర్గాలను అంతం చేయడం కోసం, కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ లో చేరడం శుభ పరిణామమన్నారు. పార్టీలో చేరిన యువకులంతా సన్మార్గంలో నడుస్తూ ప్రజల కోసం పనిచేసి, సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం పని చేయాలని పార్టీ నాయకత్వం మీకు అండగా ఉంటుందని తెలిపారు. శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో సి.పి.ఐ కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందే చిన్నస్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, రాకం అంజవ్వ, చట్ల సమ్మయ్య, మామిడి సంపత్, అందే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతుల తెలంగాణగా మార్చారు

- బెల్ట్ షాపులను రద్దు చేస్తాం
- బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి
- బీసి నాయకుడే సీఎం
- ఎస్సీ వర్గీకరణపై మోడీ కీలక నిర్ణయం
- హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



చిగురుమామిడి ,నవంబర్ 26(మనంన్యూస్): సీఎం కేసీఆర్ బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణ మార్చారని హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండల కేంద్రంలో ఆయన రోడ్ షో ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీని ఆశ్వీరదిస్తే.. ప్రధానమంత్రి మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తెలంగాణ వచ్చినతర్వాత సీఎం కేసీఆర్ బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణ మార్చారని దుయ్యబట్టారు. ఫలితంగా ఎన్నోకుటుంబాలు నాశనమవుతున్నాయని, చాలామంది అనారోగ్యం బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారని, భర్తను బతికించుకునేందుకు ఇల్లు, భూములు, పుస్తెలతాడు అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. పదవులు పైసలు ఇచ్చి అంగట్లో కొనుకునే సరుకు కాదని, ప్రజలు ఓట్లు వేస్తే వచ్చేది ఎమ్మెల్యే పదవి అన్నారు. ఈ పదవి దోపిడీదారులు, దౌర్జన్యకారులకు ఇవ్వాలో.. ప్రజల కోసం పాటుపడే బీజేపీకి ఇవ్వాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లోనే నియోజకవర్గంలోని అన్ని బెల్ట్ షాపులను రద్దు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కమిటీ ఏర్పాటుకు కేబినెట్ సెక్రటరీ ఉన్నతాధికారులకు మోడీ ఆదేశాలు జారీ చేసారు. బిజెపి అధికారంలోకి వస్తే బీసీ నాయకుడినే ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించారని ఆయన తెలిపారు. బిజెపి సర్కార్ తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. బొమ్మ వెంకన్న తనయుడిగా మీ ముందుకు బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చానని ఈ ప్రాంత బిడ్డగా మీరు నాకు అవకాశం కల్పిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో, బిజెపి హుస్నాబాద్ ఎన్నికలఇన్చార్జ్ దివాకర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిపైడిపల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, జిల్లా నాయకులు, వంగర మల్లేశం, పొన్నం శ్రీనివాస్, అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు బుధర్తి మహేందర్, రఘునాథ చారి చంద్రశేఖర్, కందిశంకర్, విశ్వకర్మ మండల కన్వీనర్, గొల్లపల్లి చారి, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్, రాజమల్లు, సాయి ప్రశాంత్, గొల్ల సంపత్ తిరుపతి పెసరి హరీష్, యువమోర్చా మండల నాయకులు దాసరి హరికృష్ణ బొల్లి రమేష్ ప్రసాద్ అజయ్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ఓడించండి

- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 26 (మనం న్యూస్)బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడని కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కేసీఆర్‌కు వేలకోట్ల అవినీతి చేయడానికి ఉపయోగపడిందన్నారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లో వేలకోట్ల అవినీతి జరిగిందన్నారు. హైదరాబాదులో 111 జీవోను ఎత్తివేయడంతో కెసిఆర్ కు కోట్లాది రూపాయల ముడుపులు ముట్టాయని ఆరోపించారు. ధరణి పోర్టల్ ద్వారా 20 లక్షల ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి భూయజమానులను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. హైదరాబాదులో విలువైన ప్రభుత్వ భూములను అమ్మడంలో కెసిఆర్ కు వేలకోట్ల రూపాయలు ముడుపులు వచ్చాయని పేర్కొన్నారు. నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తున్నామని ఇవ్వలేద ని, కనీసం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తున్నామని గొప్పలు చెప్పి ఎక్కడ ఇవ్వలేదన్నారు. దళిత బంధు బిసి బంధు నామమాత్రంగానే ఉండిపోయిందన్నారు. అది బిఆర్ఎస్ బంధువుగా మారిపోయింది అని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితలే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఇందిరాగాంధీని విమర్శించే అర్హత సిఎం కెసిఆర్‌కు లేదని వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే చాలామందిపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఇలాంటి అహంకారం అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని కొరివి వేణుగోపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్, బిజెపిలకు భారీ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

జమ్మికుంట రూరల్, నవంబర్ 26 (మనం న్యూస్) :ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన నాయకులు ఆ పార్టీలను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మడిపల్లి బిఆర్ఎస్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, అప్పాల రవి, నాగపూరి శ్రీనివాస్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అధికార పార్టీకి తగిన బుద్ది చెబుతామన్నారు. ఈ కార్య క్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మండల కాంగ్రెస్ బిసి అధ్యక్షులు ఎగ్గేటి సదానందం, ప్రధాన కార్య దర్శి మ్యాకమల్లఅశోక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలు

- మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, నవంబర్ 26 (మనం న్యూస్) : మంచిర్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పథకాలైన ఆరు గ్యారంటీ లను అమలు చేయించే బాధ్యత తనదే అని మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం ఆయన సతీమణి జిల్లా కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలసి ప్రచారం చేశారు. మంచిర్యాల పట్టణంలోని 25,26,27 వార్డులకి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మీటింగ్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలకు వివరిస్తూ, నవంబర్ 30 న జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు చేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణవ్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం



జమ్మికుంట రూరల్, నవంబర్ 26 (మనం న్యూస్):పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో స్థానిక 6,18, 19, 20వ వార్డుల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్ బాబు కు మద్దతుగా గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్ ను కలిసి చేతి గుర్తుకు ఓటేసి ప్రణవ్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పందిళ్ళ శంకర్, మారుతి రెడ్డి, అప్పాల నేతాజీ, జీయాఉల్ అలీ, మనోజ్ రెడ్డి సీనియర్ నాయకులు, అరుకాల వీరేశలింగం, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష ,ఎర్రం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



హుజురాబాద్ టౌన్, నవంబర్ 26 (మనం న్యూస్):కార్తీక మాసం సందర్భంగా ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు గుడా జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను జరిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రత కల్పం యొక్క విశిష్టత, ఆవశ్య కత, ప్రాధాన్యతను వివరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## డ్రోన్లు, స్కై బెలూన్ వినియోగంపై నిషేధాజ్ఞలు

- కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి



కరీంనగర్ క్రైం, నవంబర్ 26 (మనం న్యూస్)కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా భద్రతా కారణాల దృష్ట్యా పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్‌లు, స్కై ఎయిర్ బెలూన్‌ల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్‌లను స్థానిక ఎస్సారార్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి 12 కిలోమీటర్ల పరిధి వరకు, స్కై ఎయిర్ బెలూన్‌లను కిలోమీటర్ పరిధి వరకు వినియోగించడాన్ని నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటల నుండి 28వ తేదీ ఉదయం 6 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 26 (మనం న్యూస్):శాసనసభ ఎన్నికల సందర్భంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన చేపట్టనున్న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు, సహాయకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ సూచించారు. ఆదివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి బి.రాహుల్, జిల్లా అదనపు పాలనాధికారి సబావత్ మోతిలాల్, మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రమేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతిలతో కలిసి కౌంటి ంగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు, సహాయకులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూసాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల డిసెంబర్ 2వ తేదీన నిర్వహించనున్న 2వ విడత శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్‌సంబంధిత అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని, కౌంటింగ్ కేంద్రంలో లెక్కింపు విధానం, టేబుళ్లు, ఇతర ఏర్పాట్లపై శిక్షణ అనంతరం అదే రోజున గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కొరకు నిర్ణయించిన సమయానికి ముందుగా అక్కడకు చేరుకొని సిద్ధంగా ఉండాలని, కౌంటింగుకు అవసరమైన ఏర్పాట్లు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను ముందుగా పరిశీలించుకోవాలని, సక్రమంగా లేనట్లయితే ఏర్పాటు చేసుకునేందుకు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా పేపర్ సీల్స్, పేపర్లు ఇతరత్రా అన్ని పరిశీలించుకోవాలని, కౌంటింగ్ నిర్వహించేప్పుడు అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలచే నియమించబడిన ఏజెంట్లకు కనిపించే విధంగా పూర్తి పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. వివరాలు నమోదు చేసే సమయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని, ఈ క్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాటు వచ్చినట్లయితే తిరిగి లెక్కింపు జరుగుతుందని, ఈ అవకాశం లేకుండా జాగ్రత్తగా లెక్కింపు చేయాలని తెలిపారు. ఫారం-17సి పార్ట్-2, ఈ.టి.పి.బి.ఎస్., 130, 13బి ఫారములు, పోస్టల్ బ్యాలెట్ ఫారములను పరిశీలించాలని, ఈవిఎం నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఆరెపల్లి మోహన్ ప్రచారం



తిమ్మాపూర్, నవంబర్ 26 (మనం న్యూస్):మానకొండూరు బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ప్రచార సరళిని జోరుగా కొనసాగిస్తున్నారు. ఆదివారం తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, రామకృష్ణ కాలనీ, తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మెనిఫెస్టోలోని మోదీ గ్యారంటీ పథకాలతో పాటు మోడీ ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం, విద్య, వైద్య, వ్యవసాయం, పరిశ్రమలు వంటి తదితర రంగాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. బిజెపికి మద్దతుగా నిలిచి, పువ్వు గుర్తుకు ఓటు వేసి, తనను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి, నాయకులు చింతం శ్రీనివాస్, కిన్నెర అనిల్, కనకం అంజి, హరికృష్ణ, ఎలుకపల్లి స్వామి, పబ్బ తిరుపతి, వరలక్ష్మి లతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి మూడోసారి గెలిపించండి

- బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్



శంకరపట్నం, నవంబర్ 26 (మనం న్యూస్):తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి మూడోసారి గెలిపించాలని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కల్వల, కాచాపూర్, రాజాపూర్, గద్దపాక, కేశవపట్నం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి అవకాశం ఇస్తే మానకొండూరు నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యను తన సమస్యగా భావించి తీరుస్తారని మీ బిడ్డగా, తమ్ముని గా తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెత్తల సరోజన, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చొడమల్ల వీరస్వామి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్. సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ అలీ ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లి మోహన్‌కు ఘన విజయాన్ని అందించాలి

- మంద కృష్ణ మాదిగ పిలుపు

మానకొండూరు, నవంబర్ 26 (మనం న్యూస్) : మానకొండూరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌కు ఘన విజయాన్నందించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మానకొండూర్ నియోజకవర్గం కేంద్రంలో ఆదివారం బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న దళిత బిడ్డల ఆవేదనను అర్థం చేసుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పై చూపిన చొరవను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. సాహసోపేతమైన నిర్ణయానికి కట్టుబడిన బిజెపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తుందని, దళితుల బాధలను అర్థం చేసుకున్న బిజెపికి మద్దతిచ్చి ఆరెపల్లి మోహన్‌ను గెలిపించాలని దళిత సమాజాన్ని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, బిజెపి అభ్యర్థి అరబెల్లి మోహన్‌తో పాటు దళిత సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పెర్క్ టాక్స్‌ను యాజమాన్యం చెల్లించేలా కృషి చేస్తాం

- చెన్నూరు బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్



మంచిర్యాల, నవంబర్ 26 (మనం న్యూస్) :సింగరేణి క్వార్టర్ కలిగిన కార్మికుడి జీతంపై విధించే పెర్క్ టాక్స్‌ను కోలిండియాలో అమలు చేస్తున్న విధంగా సింగరేణిలో యాజమాన్యమే చెల్లించేలా కృషి చేస్తామని చెన్నూర్ బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ హామీ ఇచ్చారు. ఇందారం-1ఏ గనిపై నిర్వహించిన సభలో సుమన్ , ఇతర టిబిజికేఎస్ నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్లను కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు ఇస్తామని, సింగరేణి ప్రాంతం మనుగడ కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు డిపెండెంట్ ఉద్యోగాలు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సింగరేణి 49శాతం కేంద్రానికి అప్పజెప్పే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్నది వివేక్ తండ్రి వెంకటస్వామియే అని అన్నారు. వివేక్ చెన్నూర్ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏం లేద ని, చెప్పుకునే దమ్ము లేదని , ఇన్నేళ్లుగా కనబడని వివేక్ ఎన్నికలు రాగా నే ఓట్ల కోసం కార్మికులపై దొంగ ప్రేమ చూపిస్తున్నాడని, సింగరేణి కార్మికులకు అన్యాయం చేసిన కుటుంబం వివేక్‌దన్నారు. కార్మికులందరూ సంఘాలకు అతీతంగా తనను ఆశీర్వదించాలని, తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోడ జనార్ధన్ , పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, తెలంగాణా బొగ్గుగని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, ఇతర సీనియర్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అన్నయ్యలు పాల్గొన్నారు.

## బిడ్డా చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలి

- తుల ఉమాకు దిశ నిర్దేశం చేసిన కెసిఆర్

వేములవాడ, నవంబర్ 26 (మనం న్యూస్) : వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మేడ లక్ష్మి నరసింహ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకురాలు తుల ఉమా కు సిఎం కేసిఆర్ దిశ నిర్దేశం చేశారు. ఆదివారం వేములవాడ పట్టణంలో నిర్వ హించిన భారీ బహిరంగ సభలో తుల ఉమాతో కెసిఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వేములవాడ నియోజకవర్గం ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి పక్ష పార్టీ అభ్యర్థులకు ఏ చిన్న అవ కాశం కూడా ఇవ్వకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా సమన్వయ పరచాలన్నారు. తెలంగాణలో మూడోసారి రాబో యేది బిఆర్ఎస్ ప్రభుత్వమని, పార్టీ నాయకులందరికీ మంచి రాజకీయ భవిష్యత్ ఉంటు ందని తెలిపారు. రానున్న నా లుగు రోజులు అత్యంత కీలకమైన రోజులని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

కొమురవెల్లి, నవంబర్ 26, మనం న్యూస్ః మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పబ్బోజు మల్లయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొల్లపల్లి ఆంజనేయులు వారి కుటుం బానికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఎక్కలదేవి రాజు, కడెం కరుణాకర్, కార్ల అఖిల్, ఆశం రవి, శ్రీను, బాలమల్లు, నర్సయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కొండపాక, నవంబర్ 26, (మనం న్యూస్):కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన బక్క బాల్ సాయిలు శనివారం అకస్మాత్తుగా మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. నిన్న మొన్న వరకు మాతోనే ప్రచారంలో పాల్గొన్న వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎల్లు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

## కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు



కోటపల్లి మనం న్యూస్ (నవంబర్ 26): పనిచేసే నాయకునికే పట్టం కట్టాలని ఒగ్లాపూర్ సీనియర్ నాయకులు రాజు, నరేందర్ రెడ్డి, రాములు లు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓగులాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అమలుపరిస్తున్న మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొంటూ పట్టిన అభివృద్ధిని కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని 9 ఏళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధిని చేసుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన స్వచ్ఛత కనిపిస్తుందని అందుకు కేసిఆర్ సర్కారు పారిశుద్ధ్యం, ఇంటింటికి మంచినీరు, పండగలు వస్తే ప్రోత్సాహకాలు, రైతుల ను అభివృద్ధి పరిచేందుకు రైతుబంధు, రైతు బీమాతో పాటు పంటల్లో దిగుబడి సాధించేందుకు రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఓ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశం రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. సామాన్యులను మొదలుకొని రైతులను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ సర్కార్కే దక్కిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరు ఎన్ని అబద్ధాలు చెప్పినా నమ్మొద్దని అభివృద్ధిపరిచే టిఆర్ఎస్ పార్టీ నే గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కడదాం పైలెట్‌ని గెలిపిద్దాం



యాలాల్ నవంబర్ 26 (మనం న్యూస్):అభివృద్ధికి పట్టం కట్టి పైలెట్ ను గెలిపించి గులాబీ జెండాను తాండూర్ నియోజకవర్గంలో ఎగరవేయాలని గౌరవ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి మాతృమూర్తి వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదినీ దేవి గారు అన్నారు. ఆదివారం యాలాల మండల కేంద్రంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా, యాలాల జడ్పిటిసి సంధ్యారాణి, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, సీనియర్ మహిళా నాయకురాలు శకుంతల లతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. అభివృద్ధికి పెద్దపీట వేసిన తన బిడ్డ, మీ బిడ్డ పైలెట్ కు భారీ మెజార్టీ అందించాలన్నారు. 30, 40 సంవత్సరాలు నుండి కానీ అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాలలో సాధించిన ఘనత మీ బిడ్డ పైలట్ దేననిన్నారు. ప్రతి గ్రామానికి రూ. 50 లక్షల నిధులను అందించి అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని చూరగొని రాష్ట్రంలోనే అత్యధిక నిధులు తాండూరుకు తీసుకువచ్చిన ఘనత గౌరవ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దేనన్నారు.

# మీ అభివృద్ధి కావాలా? కేసీఆర్ అభివృద్ధి కావాలా?

- నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, నవంబర్ 26, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ప్రజాదీవెన యాత్ర ఈ రోజు 62 వ డివిజన్ సోమిడి నుండి ప్రారంభమై కాజీపేట చౌరస్తా వద్ద ముగుస్తుంది. అనంతరం కాజిపేట చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిఉగా చత్తిస్గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భాగాల్, తీన్మార్ మల్లన్న హాజరైనారు. ఈ సందర్భంగా చత్తిస్గఢ్ ముఖ్యమంత్రి భుపేష్ భాగాల్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసినాయి. తెలంగాణాలో ఈ నెల 30 న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కసిఆర్ కుటుంబం అభివద్ధి కోసం వోటు వేస్తారా? మీ అభివద్ధి కోసం ఓటు వేస్తారా ? ఆలోచించండి తెలంగాణా కోసం వరంగల్ లో ఎన్నో ఉద్యమాలు చేసినం ఎన్నో ఆందోళనలు చేస్తే కాని తెలంగాణా రాష్ట్రము ఏర్పడలేదు తెలంగాణా మీ కోసమా కేసిఆర్ కోసమా? రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకున్తున్నది. బడుగు బలహీన వర్గాలను, ఆదివాసిలను మోసం చేసింది కేసిఆర్, నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ రాలేదు ఉద్యోగాలు రాలేదు, 3 ఎకరాల భూమి రాలేదు పెద్ద నోట్లు రద్దు చేసి నల్ల ధనాన్ని రూపు మాపుతానని చెప్పిండు చేసాడా? నల్ల ధనాన్ని రూపు మాపి మీ ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తా అన్నాడు జమ చేసిం ? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇసా అని అన్నాడు ఇచ్చాడ ? ప్రజల నెత్తిన జిఎస్టి వేసి మధ్యతరగతి ప్రజల నడ్డి విసచాడు మోడీ ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోఆలు ఇస్తానని అన్నాడు ఇచ్చాడ ? మోడీకి గ్యారంటి లేదు అయన గ్యారంటిలకు ఎలాంటి గ్యారంటీ లేదు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గెలుపు కోసం ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి రావడం చాల సంతోషం, ఏసీఆర్ ఇప్పుడు చేసిన సంక్షేమ పథకాలు భుపేష్ భాగెల్ ఛత్తీస్గడ్ లో ఎప్పుడో చేసిండు. గవర్నమెంట్ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేసాడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని చెప్పి ఈరోజు కేసిఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాలట్ లేకుండా కుట్ర చేసిండు. వరంగల్ పశ్చిమలో ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ రాలేదు, దళిత బందు రాలేదు, బిసి బందు రాలేదు మన వరంగల్ పశ్చిమకు ఏదైనా వచ్చింది అంటే ఆడి స్మశాన వాటికలు, వైన్స్ షాప్ లు బెల్ట్ షాప్ లు 2016 జనవరి 10 న కేసిఆర్ వరంగల్ కు వచ్చి ఏమి చెప్పిండు ప్రపచాన్నే తలదన్నే విధంగా వరంగల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు చేసాడ ? వరంగల్ అభివద్ధి జరగలేదు. కేసిఒర్ పథకాలు ఎలా ఉన్నాయంటే రైత్ భీమ అంటే ఏంటిది రైతు చనిపోతే ఐదు లక్షలు ఇస్తా అని అంటున్నాడు అంటే 5 లక్షల కోసం చనిపోవాల ? రైతు చనిపోతే నువ్వు 5 లక్షలు ఇస్తానని అంటున్నావు నేను నీకు 10 లక్షలు ఇస్తాను నువ్వు చనిపోతవా ? కేసిఆర్ సోపతి పడితే వైన్స్ షాప్ లకు పోతాం, నాయిని రాజేందర్ రెడ్డి సోబతి పడితే అభివద్ధి వైపు పోతం. ఈ రోజు తెలంగాణాలో కరంటు ఉన్నది అంటే ఆది ఛత్తీస్ గడ్ సిఎం పుణ్యమే కేసిఆర్ గుర్తు ఉంచుకో, ఈసారి కేసిఆర్ కు మల్లి ఓటేస్తే మీ జీవితాలు ఆగమవుతాయి కాబ





ట్టి నాయిని రాజేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిసి లోన్స్, మైనారిటీ లోన్స్, ఎస్.లోన్స్ రాలేదు. 500 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఐదు సంవత్సరాలు దాటుతున్న ఇంతవరకు ఒక్క ఇల్లు ఇవ్వని అసమర్ధ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్. తెలంగాణా ఏర్పడ్డాక 18 వేల మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో లక్షల కోట్ల అప్పులుగా మార్చాడు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాడు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో శంకుస్థాపనలు ఎన్నో చేసాడు. ఎన్నికలు అయిపోయాక వాటిని తుంగలో తొక్కాడు. ప్రాజెక్ట్ ల పేరిట లక్షల కోట్ల రూపయలు దోచుకున్నాడు చత్తీస్గడ్ రాష్ట్రము దేశానికి ఆదర్శం ఈ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలి వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ.గా గెలిచినా వెంటనే 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేస్తాం, కాజిపేటపై ప్రత్యేక శ్రద్ధ చూపి కజిపేట అభివద్ధికి తోదపడుతాను. కాబట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, అస్సాం ఎమ్మెల్యే రికుబుద్దిన్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అద్యక్షులు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కేసులు పెడుతున్న కడియం

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 26, మనం న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే నాపై కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం మండలంలోని చాగల్లు, తాటికొండ, జిట్టెగూడెం గ్రామాల్లో స్థానిక నేతలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఓటమి భయంతోనే కడియం శ్రీహరి నాపై కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్శిస్తున్నారనే నెపంతోకాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని హెచ్చరించారు. కడియం శ్రీహరి అధికార దాహంతో గతంలో ఎదురు తిరిగిన ప్రతీ ఒక్కరిని ఎనౌకౌంటర్ చేయించిన ఘనత ఆయనకే దక్కిందని గుర్తు చేశారు. అహంకార దాహానికి అడ్డుకట్ట వేయాలంటే 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మారపాక రవి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు సిరిసిల్ల వెంకటేశ్వర్ రెడ్డి. కోరుకొప్పుల మహేందర్. యాదగిరి కత్తుల కట్టయ్య, నాగరబోయిన శ్రీరాములు, మార్క శ్రీనివాస్. యాదగిరి. గ్రామ శాఖ అధ్యక్షులు కట్టమలు. రాములు. బిక్షపతి రామ నర్సు. లతోపాటు జిట్టగూడం తాటికొండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## పల్లాను గెలిపించండి



బచ్చన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ : జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మాజి ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు కోరారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో 120,21 బూతులలో ముఖ్య అదితి గా విచ్చేసిన మాజి ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు తో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ వార్డ్ నెంబర్ కక్కర్ల మమత రాజు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, కనకయ్య, మహేందర్ రెడ్డి, నరసయ్య, మహేందర్ గౌడ్ మహిళలు ఇంటింటా తిరుగుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పది సంవత్సరాలు తెలంగాణ అభివద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించి మన అభివద్ధి ని మరింత పెంచుకోవాలని కోరుతూ ప్రచారం చేశారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

- కాంగ్రెస్ పార్టీ యువనేత ఎరబాటి మాతాజీ



మొగుళ్లపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువనేత ఎరబాటి మాతాజీ అహర్నిశలు పనిచేస్తూ.. ఇంటింటా తిరుగుతూ..6 గ్యారంటీల గురించి వివరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీపై తొలి సంతకమని ప్రచారం చేస్తూ..ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెబుతూ..కౌలు రైతుకు సైతం రైతుబంధు ఇస్తామని చెప్తూ.. చదువుకున్న యువకులకు నిరుద్యోగ భతి ఇస్తామని గడపగడపకు తిరుగుతూ..గండ్ర సత్యన్న గెలుపు కోసం ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ యువనేత మాతాజీకీ ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో మొగుళ్లపల్లి మండలంలో సత్యన్నకు భారీ మెజార్టీ రావడం ఖాయమంటున్నారు విశ్లేషకులు.

## పల్లా ఆర్థిక సహాయం



బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ : ఆదివారం బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవరాయ పోచమ్మ అనారోగ్యంతో మతి చెందగా విషయం రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డికి బిఆర్ఎస్ కార్యకర్తలు తెలుపగా ఇట్టి సమాచారం జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని పేద కుటుంబమని సహాయం కోరగా స్పందించిన రాజేశ్వర్ రెడ్డి 5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. పోచమ్మ కుమారునికి అండగా ఉంటామని కార్యకర్తలు అందరూ పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ బూడిద శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం గౌడ్, వార్డు మెంబర్లు గొల్లపల్లి లక్ష్మీ యాదగిరి గౌడ్, పాండవుల మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కర్రె మహేష్, వైస్ యూత్ ప్రెసిడెంట్ బంగారి సురేష్, బోడికే చంద్రం, ఎండి సయ్యద్, గుంశాల్, ముచ్చనపల్లి శేఖర్, ముచ్చనపల్లి రవి, దాసరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావును అధిక మెజారిటీతో గెలిపించాలి



రాయపర్తి, నవంబర్ 26, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం వివిధ తండాల లో (ఏకే తండా, బాలు నాయక్ తండా, సుభాష్ తండా) ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకే ఓట్ వేసి భారీ మెజారిటీతో గెలుపించాలి ఇంటి ఇంటికి ఎర్రబెల్లి దయాకర్ రావు కోడలు ఎర్రబెల్లి మాలతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఆరూరి రమేష్‌ని భారీ మెజారిటీతో గెలువాలని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



వర్ధన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మడికొండ, భీమారం, గోపాలపూర్, గుండ్ల సింగారం లోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చర్చ్ ఫాస్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలకు వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సతీమణి అరూరి కవిత కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఆవాల రాధికా రెడ్డి, మునిగాల సరోజన కరుణాకర్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్, అటికం రవీందర్, మనింద్రనాథ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ వెస్ట్‌లో ప్రజాబలం ఉన్న కాంగ్రెస్ నాయకుడు నాయిని

- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హనుమకొండ, నవంబర్ 26, మనం న్యూస్ : వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి చెతిస్గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రచారం అనంతరం డాక్టర్ రామకష్ణ మాట్లాడుతూ నాయినికి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నాయిని భారీ మెజారిటీతో గెలుస్తున్నారు అని అన్నారు. కెసిఆర్ ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని తప్ప రాష్ట్రాన్ని పట్టించుకోలే అన్నారు. నిజాయితీ గల నాయిని ని గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఆదుకునే పార్టీ అన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలిచేది నేనే

- అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
- స్టేషన్ గన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 26, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదివారం ఘనపూర్ మండల పరిధిలోని చాగల్ లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర తో గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని తాగునీరు కానీ ఇండ్లు గాని ఎలాంటివి లేవు గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కెసిఆర్ కొత్తగా జిల్లాలు కొత్త మండలాలు కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం, రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించ లేనటువంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలైనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది కావున డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంద సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి, నవంబర్ 26, మనం న్యూస్ : నియోజకవర్గం అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ కండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు . ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోతుల బాధ అయ్యం గారి పెళ్లి తిరుమలగిరి రాఘవపురం తొర్రూరు గ్రామాలలో ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో, బతుకమ్మలతో,డోలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తెప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు ఆయన చెప్పారు. గతంలో. కరెంట్ లేక ఏ రకమైన సాగు లేక పొలాలన్నీ బీడు వాలిపోయాయని అలాంటిది 24 గంటల కరెంట్ రైతుబంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి ఇంకా ఇలా చెప్పుకు%శీ%టుపోతే అన్ని వర్గాలు అభివద్ధి చెందే పథకాలు చాలా తీసుకొచ్చామని ఆయన అన్నారు. మీ కష్టకాలంలో కరోనా సమయంలో మిమ్మల్ని అందుకున్నాను..కొన్ని కోట్లు ఖర్చు పెట్టి ఇంజెక్షన్లు, ఆక్సిజెన్ సిలిండర్ మరియు ట్రీట్మెంట్ చేయించానని చెప్పారు. వేల మంది మహిళలకు కుట్టుమీషన్ లో ట్రైనింగ్ ఇప్పించి సంగెం టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు ఇప్పించానని ఇంకా ఇప్పిస్తానని యువకులకు 23 వేల డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించి వాళ్లకు భవిష్యత్ కోసం భీమా చేయించామని ప్రతి గ్రామం లో 70-80 మంది చుదువుకున్న యువతి యువకులకు వారి స్కిల్స్ కి తగిన విధంగా హైదరాబాద్ లో ట్రైనింగ్ ఇప్పించి వారికి తగిన జాబ్స్ ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని మరోసారి గెలిపించండి మీకు అండగా ఉంటానని ఆయన అన్నారు తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ హయంలో కరెంటు కష్టాలు అనుభవించారని చెప్పారు నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివద్ధి చేశానని రాబోయే రోజుల్లో మరింత అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తానని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ భవిష్యత్తు ఉందని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కెసిఆర్ కు తనకు అండగా ఉండాలనిఆయన ప్రజలను కోరారు. గ్రామాల అభివద్ధి కోసం అహర్నిశలు పాటుపడినట్లు ఆయన చెప్పారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జెడ్పిటిసి పి శ్రీనివాస రావు సర్పంచులు మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి నాయకులు కూటికంటి రాజు నరేష్ ముస్కు రాంబాబుఆయా గ్రామాల ఇంచార్జులు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లా గెలుపునకు తనయుడి ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ : జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు తన చిన్న తనయుడు అనురూప్ రెడ్డి ఆదివారం బచ్చన్నపేటలో ఇంటింటా తిరుగుతూ విస్తతంగా ప్రచారం చేశారు. ప్రచారంలో బాగంగా మా దాడిని గెలిపిస్తే మీకు సంక్షేమ పథకాలతో పాటు మాకు వున్న నీలిమ ఆసుపత్రిలో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎలాంటి రోగాలకైనా ఉచితంగా వైద్యం అందిస్తామన్నా రు. నేనే అందులో డాక్టర్ నని ఇది మీకు అదనపు అవకాశం అన్నారు. మా దాడిని అధిక మెజారిటీ తో గెలిపించాలని వేడుకున్నారు. వారితో పాటు ఇర్రి రమణారెడ్డి, బొడిగం చెంద్రారెడ్డి, కష్ణంరాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప రెడ్డి సిద్దిరామి రెడ్డి, షబ్బీర్ అహ్మద్, రాధ, కావ్యశ్రీ, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మార్క బిక్షపతి ,గండమల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, అజీమ్, గోపి, జిల్లా సందీప్, రాజనర్సు, నూకలనర్సింహారెడ్డి, ఉపేందర్,దస్తగిరి, శివరాత్రి రాజు, జావీద్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 26, (మనం న్యూస్): రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తుంగతుర్తి బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారులు బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తే స్థానిక ఎమ్మెల్యే నేను పోయించినాని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని ఓడించాలని కోరారు. అర్వపల్లి దేవాలయానికి 36 రాతి స్తంభాలు దానం చేస్తే కనీసం బ్రహ్మోత్సవాల సమయంలో దాతగా గుర్తించని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కూర శంకర్, నల్లు దుష్యంత్‌రెడ్డి, దండ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిళ్ల శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, నల్లగుంట్ల నరేష్, జిన్నె అశ్విన్, జనార్ధన్, సత్తయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వంగూరి దామోదర్



నాగారం, నవంబర్ 26, (మనం న్యూస్): మండల పరిధిలోని ఈటూర్ గ్రామానికి చెందిన ఏడుపుజేర్ల యాదమ్మ ఇటీవలే ఆనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం టెక్నోడిట్ ఐటి కంపెనీ ఛైర్మన్ వంగూరి దామోదర్ మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రిటైర్డ్ టీచర్ పొన్నాల రామచంద్రయ్య, తిగుళ్ల నర్సయ్య, బండి ఉప్పలయ్య, పేరాల బాష, కన్నెబోయిన లింగయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేల్‌కే ఎమ్మార్పీఎస్ మద్దతు



నాగారం, నవంబర్ 26, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలుకు ఎమ్మార్పీఎస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని దళితులు స్థానిక నాయకుని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పరాయి వ్యక్తుల పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం బ్రస్టు పట్టిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వేధావులు అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి చెయ్యి గుర్తుపై ఓటు వేసి సామేల్‌ని 50000మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, వంగూరి దామోదర్, చింతకుంట్ల నరేంద్ర, బొట్టు సురేష్, పాపయ్య, అంజయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి పోస్టర్ ఆవిష్కరణ



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 26, (మనం న్యూస్): తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి -ప్రజాస్వామ్యాన్ని నెలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శంతో సమానం ఓటు అమ్ముకోవడానికి సిగ్గు లేదా అనే వాల పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈదుల వీరపాపయ్య పాల్గొని మాట్లాడుతూ జై భారత్ చేస్తున్న జస్ట్ ఓటు క్యాంపెయిన్‌కి నా పూర్తి మద్దతు ఉందని తెలియజేశారు. ఈకార్యాక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖద్దిజ్ఞాసి, గుండు వెంకన్న, జైభారత్ బీసీ పోరాట వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఖదిజ్ఞాసి దడిపల్లి వెంకట్, ఖదిజ్ఞాసి చరితశ్రీ, ఖదిజ్ఞాసి వెంకట్, సతీష్ పాల్గొన్నారు.

# ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిబంధనలు, పోలీసు సూచనలు పాటించాలి

- స్థానికేతరులు, ఓటరు కానీవారు గ్రామాల్లో వార్డుల్లో ఉండోద్దు
- కొత్తవ్యక్తులకు ఇండ్లల్లో, లాడ్జ్‌ల నందు ఆశ్రయం ఇవ్వరాదు

సూర్యాపేట, నవంబర్ 26, (మనం న్యూస్): ఎన్నికల సమయం సమీపిస్తున్నందున 28వ తేది సాయంత్రం 5గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేది సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48గంటల నిభందనలు అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48గంటల నుండి నిబందనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకొని ఉండరాదన్నారు. హోటల్స్, లాడ్జ్‌ల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దన్నారు. అలాగే ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం మద్య దుకాణాలు సైతం మూసివేయాలన్నారు. దీనిలో భాగంగా 72గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తు గ్రామాల్లో పట్టణాలు, వార్డ్సు నందు నిశితమైన నిఘా ఉంచుతున్నామన తెలపిఆరు. కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వ రైనా ప్రవర్తించిన నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

### అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్పీ



భారత రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమలలు వేసి గౌరవవందనం చేసి ఘనంగా నివాళి ఘటించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్‌సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమే



సూర్యాపేట, నవంబర్ 26, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమే అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం అనంతారంలోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటేద్దు నర్సింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటి చేసిన దామోదర్‌రెడ్డి చేసిన పరిపాలనలో సూర్యాపేట రౌడిరాజ్యం ఏలిన రోజులు ప్రజలు ఇంకా మరిచి పోలేదన్నారు. 9 సంవత్సరాల పరిపాలన రాష్ట్రంలోని రోల్డ్ మోడల్‌గా తిర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. రాష్ట్ర ప్రజలు ఓటే వేసే ముందు ఓటరులు 2014 ముందు తెలంగాణ ఎలా ఉన్నది నేడు తెలంగాణ ఉన్నదో ఇలోచించి మంచి వ్యక్తి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా గెలుస్తునం అని ఒక్క గ్లోబెల్ ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని తెలిపారు. సూర్యాపేట అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జగదీష్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉన్నదన్నారు. 60ఏళ్లలో జరగని అభివృద్ధి 10 సంవత్సరాల కాలంలోనే మీ కళ్లముందు అభివృద్ధి చేసి చూపించారన్నారు. సూర్యాపేట ప్రజలను దశాబ్ధాలుగా వేధించి మూసి మురికి నీరు కరెంట్ కోతలు, కరువు కాటకాలతో బీడు భూములుగా మరినా నియోజకవర్గ భూములను గోదావరి జలాలను తీసుకొచ్చి నేడు ప్రతి భూమి జాలు పట్టేలా నీళ్ల తెచ్చారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మది బిక్షం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సింగిల్ విండో ఛైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జానకి రాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరందములు, షేక్ మస్తాన్, దంతాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య, విజయ్, నాగార్జున, శ్రీను, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



తుంగతుర్తి, నవంబర్ 26, (మనం న్యూస్): ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయమని ఉత్తరఖాండ్ ఏఐసీసీ మహిళ నాయకురాలు శివాణి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు గెలుపు కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో వారి కుటుంబం ఆపార్టీ ఎమ్మెల్యేలు తప్ప ఎవ్వరూ లబ్ది పొందలేరని అన్ని స్కామ్‌లే ఉన్నాయని అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రజలాంత కాంగ్రెస్ వైపే ఉన్నారని కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం అసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మహిళాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు కేసీఆర్

- కిశోర్ అన్న గెలుపుతోనే దళితుల అభివృద్ధి
- నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గం దళిత సామాజిక వర్గం నాయకుల పిలుపు



తుంగతుర్తి, నవంబర్26(మనం న్యూస్)ః వందలాది సంవత్సరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అణిచివేయబడ్డ దళితుల సామాజిక వర్గ వెనుకబాటు తనాన్ని తొలగించాలని ఎంతో మేధో మధనంతో ఆలోచించి దళితుల ఆర్థిక స్వాలంబనకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన దళితుల దళితుల ఆత్మ బంధువు కేసీఆర్‌ని నియోజకవర్గ దళిత సామాజిక వర్గం నాయకులు ముక్తకంఠంతో నినాదించారు. ఆదివారం తుంగతుర్తి నియోజకర్గ కేంద్రంలో నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ గుడిపాటి సైదులు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి దళిత సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా దళితుల అభివృద్ధి సంక్షేమం గురించి దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని దళితబంధు పథకం ద్వారా ఒక్కొక్కరికి పది లక్షల రూపాయాలు ఇస్తున్నారన్నారు. గత 9సంవత్సరాలలో దళిత విద్యార్ధులను ఉన్నత శ్రేణి విద్యావేత్తలుగా తయారు చేయుటకు అనేకమైన గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రి కళాశాలలు ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్ల బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సైదులు, తిరుమలగిరి మున్సిపాలిటి ఛైర్మన్ పోతరాజు రజినిరాజశేఖర్, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, చిప్పలపల్లి మహేంద్రనాథ్, జడ్పీటీసీ కడియం ఇందిరాపరమేష్, ఎంపీపీలు కూరం మణివెంకన్న, దర్శనాల అంజయ్య, గంట లక్ష్మి, గంట శంకర్, ఎర్ర యాదగిరి, కందుకూరి ప్రవీణ్, పంది యుగేందర్, రాంపాక నాగయ్య, చెరుకు సృజనపరమేష్, బాబు, గణేష్, సృజన్, సైదులు, రవికుమార్, నాగయ్య, యాదగిరి, అంజయ్య, అర్వపల్లి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను ఇక భరించం.. సాగనంపాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)



ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని సాగనంపేందుకు ప్రజలు ఓటు ద్వారా గొప్ప తీర్పును ఇవ్వనున్నట్లు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్ఆర్‌టీపీ పార్టీలకు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి అనుచరులు మేళ్ళచెర్వు, మఠంపల్లి మండలాల టీడీపీ అధ్యక్షులు నాగరాజు, నాగునాయక్, చింతలపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల రామకృష్ణ వారి అనుచరులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరిని సాధరంగా ఆహ్వానించి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి ఆధాయ వనరులుగా మారాయన్నారు. కమిషన్లు, అవినీతి అక్రమాలు, ప్రభుత్వ, ప్రైవేట్, లే ఆవుట్ స్థలాల అక్రమణలు విచ్చలవిడిగా, గంజాయి అమ్మకాలు రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల కన్నుసన్నలలో జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హాయంలో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ హయాంలో చెప్పదగిన పనులు ఏమి లేవన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేశానని నిత్యం ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడతానే తప్ప అవినీతి అక్రమాలు చేయడం తనకు రావన్నారు. హుజూర్‌నగర్‌లో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ శ్రేణులందరూ ఈ 3రోజులు పార్టీ అభివృద్ధి కోసం మీ ప్రాంతాలలోనే ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసేలా ప్రచారం చేపట్టాలన్నారు. పాలకీడు మండల పరిధిలోని పాలకీడు, గుడుగుంట్ల పాలెం, బెట్టగూడెం, హనుమయ్యగూడెం, కోమటికుంటతండా, కాల్మితండాలలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాన్‌పహడ్ దర్గాను ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు ఎంపీ ఉత్తమ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు తన్నీరు మల్లిఖార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, గెల్లి రవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ముడెం గోపిరెడ్డి, జేవీఆర్, కోతి సంపత్‌రెడ్డి, యడ్ల విజయ్, సుంకరి శివరాం, సింగం మోహన్‌రావు, కుక్కడపు మహేష్, సులువ చంద్రశేఖర్, అమరబోయిన సతీష్, పాలకీడు మండల ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వం మాదే



కరీంనగర్, నవంబర్ 26, (మనం న్యూస్): దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే సత్తా కాంగ్రెస్‌కే ఉందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్ స్పష్టం చేశారు. ఈ సారి జరుగుతోన్న ఎన్నికల్లో తెలంగాణతో పాటు మిగతా రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగసభలో భూపేష్ బగేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ ఈ పదేళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో కెసిఆర్ చెప్తారా? అని ప్రశ్నించారు. కెసిఆర్, మోడీ ఇద్దరు ఒక్కటేనన్నారు. తెలంగాణను సిఎం కెసిఆర్ లూటీ చేస్తుంటే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నాడన్నారు. తెలంగాణలో బిజెపికి పోటీ చేసి గెలిసే సత్తా లేదన్నారు. సిఎం కెసిఆర్, ఎంఐఎం మద్దతుతో మాత్రమే పోటీ చేస్తున్నదన్నారు. తెలంగాణ ఆదాయమంతటినీ కెసిఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ అంతా కెసిఆర్ కుటుంబం చేతిలోనే ఉందని తెలిపారు. ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకుని పేదల భూములు గుంజుకున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ఖాజానా లూటీ అయిందన్నారు. తెలంగాణ ఖాజానాలో ఒక్క పైసా లేదన్నారు. ఖజానా అంతా కెసిఆర్ ఇంట్లో ఉందన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే సత్తా కాంగ్రెస్‌కే ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణతో పాటు నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రాబోతోందన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్, సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే కెసిఆర్ ప్రజా సమస్యలను పక్కకు నెట్టివేసి ఇంటి పాలన కొనసాగిస్తున్నాడన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఉందని దేశ వ్యాప్తంగా జనం మార్పును కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో కూడా మార్పు కోరుకుంటున్నారని ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. సోనియా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం అమలు చేస్తుందని బగేల్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అందుకే కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, దళితుల ఆకాంక్షలను మా మేనిఫెస్టో ప్రతిబింబిస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కెసిఆర్ రెండు సార్లు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రాజెక్టు పేరిట వందల కోట్లు, వేల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్లను బాగుచేసే రాజ్యం అని..బిఆర్ఎస్ పాలన అంటే దొరలు, దోపీడి, కమిషన్లు, ఇసుక దొంగల రాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, టిపిసిసి నాయకులు అంజన్ కుమార్, రమ్యారావు, రోహిత్ రావు, మైనారిటీ నేతలు, జిల్లా నాయకులు, వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ బొమ్మ బొరుసు లాంటివి

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలో ఉండి రాష్ట్రాన్ని లూటీ చేశాడని మండిపడ్డారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి ఒక్కరి పై 94 వేల రూపాయల అప్పు చేశారని తెలిపారు. అంతేకాకుండా.. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశానికి నాలుగింతలు అప్పు పెరిగిందని ఆరోపించారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత.. రాష్ట్రంలో చంద్రశేఖర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత.. దేశంలో, రాష్ట్రంలో ధరలు ఆకాశాన్ని అంటాయని సిద్ధరామయ్య తెలిపారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 1200 రూపాయలు సిలిండర్ ధరలు పెరిగాయని అన్నారు. తెలంగాణలో డీజిల్ ధరలు రూ.87 ఉంటే, కర్ణాటకలో రూ.97 రూపాయలు ఉందని చెప్పారు. మరోవైపు.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5 గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. చంద్రశేఖర రావు ఆయన కుమారుడు కర్ణాటకలోని గ్యారెంటీలను సక్రమంగా జరగడంలేదని. అమలు పరచడం లేదని అబద్ధాలు చెబుతున్నారని ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారెంటీలను అమలుపరుస్తున్నామని సిద్ధరామయ్య తెలిపారు. అన్న భాగ్యం కింద 7 కిలోలు బియ్యం ఇస్తున్నాం.. గృహలక్ష్మి పథకం ఒక కోటి 14 లక్షల స్త్రీలకు అమలు పరుస్తున్నాం.. 24 గంటలు కరెంట్ ఇస్తున్నాం.. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరవాత ఆరు గ్యారెంటీలు ఇస్తామని సిద్ధరామయ్య చెప్పారు.



# 11 మంది ఆటగాళ్లకు షాకిచ్చిన ఆర్‌సీబీ..

• రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల పూర్తి జాబితా ఇదే!

ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలం నేపథ్యంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఏకంగా 11 మంది ఆటగాళ్లను వేలంలోకి వదిలేసింది. కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ప్రధాన పేసర్లతో పాటు స్పిన్నర్లు, ఆల్రౌండర్లకు గుడ్‌బై చెప్పింది. ఐపీఎల్ 2022 మెగా వేలం సందర్భంగా రూ. 10 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన హర్షల్ పటేల్తో పాటు వానిందు హసరంగాలకు ఉద్వాసన పలికింది. గత సీజన్లో ఈ ఇద్దరూ దారుణంగా విఫలమవడంతో పాటు ఫిట్నెస్ సమస్య లను ఎదుర్కొంటుండటంతో వారిని వదులుకుంది. ఆశ్చర్యకరంగా ప్రధాన పేసర్ జోష్ హజెల్ వుడ్‌తో పాటు మైఖేల్ బ్రేస్వెల్, డేవిడ్ విల్లేల కు కూడా ఉద్వాసన పలికింది. ఫిన్ అలెన్, వ్యాన్ పార్నెల్, సోను యాదవ్, అవినాశ్ సింగ్, సిద్దార్థ్ కౌల్, కేదార్ జాదవ్లకు గుడ్ బై చెప్పింది. 18 మంది ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకున్న ఆ జట్టు దినేశ్ కార్తీక్ను అంటిపెట్టుకోవడం విశేషం. 11 మంది ఆటగాళ్లను వదిలేయడంతో ఆర్సీబీ దగ్గర రూ.40.75 కోట్ల పర్స్ మనీ వాల్యూ మిగిలింది. 10 ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ దగ్గర్నే ఎక్కువ డబ్బులు ఉండటం విశేషం. ట్రేడింగ్ ద్వారా స్పిన్ ఆల్రౌండర్ షెహ్బాజ్ అహ్మద్ను సన్రైజర్స్ హైదరాబాద్కు వదులుకున్న ఆర్సీబీ.. అతనికి బదులుగా మయాంక్ దగార్ను తీసుకుంది. ఐపీఎల్ 2023 సీజన్లో ప్లే ఆఫ్స్ చేరకుండా ఆర్సీబీ ఇంటిదారి పట్టింది.

**ఆర్సీబీ రిటైన్డ్ లిస్ట్:**

ఫాఫ్ డుప్లెసిస్ (కెప్టెన్), గ్లేన్ మ్యాక్స్వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పటీ దార్, అనూజ్ రావత్, దినేశ్ కార్తీక్, సుయాశ్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ బాండేజ్, మయాంక్ దగార్ (ట్రేడింగ్), వైశాక్ విజయ్ కుమార్, ఆకాశ్ దీప్, మహమ్మద్ సిరాజ్, రీస్ టోప్లీ, హిమాన్షు శర్మ, రజన్ కుమార్.

**ఆర్సీబీ రిలీజ్ లిస్ట్:**

జోష్ హజెల్ వుడ్, వానిందు హసరంగా, హర్షల్ పటేల్, ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్ వెల్, డేవిడ్ విల్లే, వ్యాన్ పార్నెల్, సోనూ యాదవ్, అవినాశ్ సింగ్, సిద్ధార్థ్ కౌట్, కేదార్ జాదవ్.

# అందుకే తుది జట్టులో మార్పులు చేయలేదు

ఐదు టీ20ల సిరీస్లో భాగంగా టీమిండియాతో జరుగుతున్న రెండో మ్యాచ్లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆస్ట్రేలియా కెప్టెన్ మాథ్యూ వేడ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. రెండో ఇన్నింగ్స్లో డ్యూ వచ్చే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నా. వికెట్ కూడా బౌలింగ్కు అనుకూలంగా కనిపిస్తోంది. క్యూరేటర్తో కూడా మాట్లాడాను. గత మ్యాచ్లో మేం బాగానే ఆడినా.. టీమిండియా మా కంటే మెరుగైన ప్రదర్శన చేసింది. జట్టులో రెండు కీలక మార్పులు చేశాం. ఆడమ్ జంపా, గ్లేన్ మ్యాక్స్వెల్ బెహ్రెండార్ఫ్, ఆరోన్ హార్డీ స్థానాల్లో జట్టులోకి వచ్చారు.'అని మాథ్యూ వేడ్ తెలిపాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని టీమిండియా తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. రాత్రి మ్యాచ్ కావడంతో డ్యూ వస్తుందని, టార్గెట్ను కాపాడుకోవడం సవాల్తో కూడు కున్న పనే నని తెలిపాడు. భారీ స్కోర్ చేసి డిఫెండ్ చేసుకోవడమే తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని అభిప్రాయపడ్డాడు. గత మ్యాచ్ విజ యం తమకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని తెలిపిన సూర్య కుమార్ యాదవ్.. అదే జోరును కొనసాగించాలనుకుంటు న్నామని తెలిపాడు. ఈ క్రమం లోనే జట్టులో ఎలాంటి మార్పులు చేయకుండా సేమ్ టీమ్తో బరిలోకి దిగుతున్నామని స్పష్టం చేశాడు. తనకు కెప్టెన్సీ కొత్త సవాల్, సరికొత్త బాధ్యతని తెలిపాడు.



**తుది జట్లు:**

భారత్: యశస్వీ జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్దీప్ సింగ్, ముఖేష్ కుమార్, ప్రసిధ్ కృష్ణ

ఆస్ట్రేలియా: స్టీవ్ స్మిత్, మాథ్యూ షార్ట్, జోష్ ఇంగ్లీస్, మార్కస్ స్టోయినీస్, టీమ్ డేవిడ్, గ్లేన్ మ్యాక్స్వెల్, మాథ్యూ వేడ్, సీన్ అబాట్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, తన్వీర్ సంఘా

# ఐపీఎల్ 2024లో ఆరుగుర్ని వదిలేసిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలం నేపథ్యంలో సన్రైజర్స్ హైదరా బాద్ ఆరుగురు ఆటగాళ్లను వదిలేసుకుంది. ఊహించినట్లుగానే గత సీజన్ వేలంలో రూ. 13.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన ఇంగ్లం డ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్కు ఉద్వాసన పలికింది. సన్రైజర్స్ హైదరా బాద్ వదిలేసిన ఆటగాళ్లలో ముగ్గురేసి విదేశీ.. స్వదేశీ ఆటగాళ్లు ఉండ టం విశేషం. హ్యారీ బ్రూక్తో పాటు ఇంగ్లండ్కు చెందిన ఆదిల్ రషీద్, వెస్టిండీస్ ప్లేయర్ అకీల్ హోస్సేన్లకు ఆరెంజ్ ఆర్మీ గుడ్బై చెప్పింది. భారత ఆటగాళ్లలో సమర్థ్ వ్యాస్తో పాటు విర్రాంత్ శర్మ, కార్తీక్ త్యాగీ లను వదులుకుంది. భారత్కు చెందిన మయాంక్ అగర్వాల్కు కూడా సన్రైజర్స్ హైదరాబాద్ గుడ్బై చెబుతుందని ప్రచారం జరిగినా..



అతనికి మరో అవకాశం ఇచ్చింది. మొత్తం 19 మంది ఆటగాళ్లను సన్రైజర్స్ రిటైన్ చేసుకుంది. గత సీజన్లో భారీ అంచనాలు పెట్టుకున్న హ్యారీ బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. ఒకే ఒక్క మ్యాచ్లో శతకం బాదిన అతను మిగతా మ్యాచ్లో చెత్త బ్యాటింగ్తో టీమ్ వైఫల్యానికి కారణమయ్యాడు. గత సీజన్లో సన్రైజర్స్ పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్లో అట్టడుగు స్థానంలో నిలిచింది. గతంలో మాదిరి కాకుండా సన్రైజర్స్ ఈసారి చాలా తక్కువ మంది ఆటగాళ్లను వదిలేసింది. అంతేకాకుండా ఆర్సీబీ నుంచి స్పిన్ ఆల్రౌండర్ షెహ్బాజ్ అహ్మద్ను ట్రేడింగ్ చేసుకుంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్డ్ లిస్ట్:**

అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్రమ్(కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, గ్లేన్ ఫిలిప్స్, హెన్రీచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, షెహ్బాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, ఫజలక్ ఫరూఖీ.

**సన్రైజర్స్ హైదరాబాద్ రిలీజ్డ్ లిస్ట్**

హ్యారీ బ్రూక్, సమర్థ్ వ్యాస్, కార్తీక్ త్యాగీ, విర్రాంత్ శర్మ, అకీల్ హూస్సెన్, ఆదిల్ రషీద్

మనం సినిమా
manamcinema



# గ్రీన్ శారీలో రష్మిక మందన్నా..

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్, కన్నడ భామ రష్మిక మందన్నా కాంబినేషన్లో వస్తున్న సినిమా యానిమల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ హిందీ, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రష్మిక అండ్ రణ్‌బీర్ కపూర్ టీం. యానిమల్ టీం పాన్ ఇండియా స్థాయి ప్రమోషన్స్‌లో భాగంగా ఆదివారం చెన్నైలో సందడి చేసింది. గోల్డెన్ కోటెడ్ బార్డర్ డిజైన్ ఉన్న గ్రీన్ శారీలో తళుక్కున మెరిసింది. ఇప్పుడీ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రణ్‌బీర్ కపూర్ టీం ఇటీవలే తెలుగు వెర్షన్ ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణతో కలిసి సందడి చేసిందని తెలిసిందే. అన్స్టాపబుల్ విత్ ఎన్‌బికే షోలో రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా, సందీప్ రెడ్డి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించారు. రణ్‌బీర్ కపూర్ ఎంట్రీలోనే బాలకృష్ణ ఫేమస్ డైలాగ్ ఫ్లూటు జింక ముందు ఊదు, సింహం ముందు కాదు చెప్పాడు. అనంతరం బాలకృష్ణతో హీరో హీరోయిన్లు ఇద్దరూ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. యానిమల్ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు.

# గుచ్చే గులాబీలాగా.. జాన్వీ



దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి లేని లోటును భర్తీ చేసే పనిలో బిజీగా ఉంది జాన్వీకపూర్. శ్రీదేవి నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంటును అందించడమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకెళ్తోంది. జాన్వీకపూర్ సినిమా చేస్తుందన్నా.. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ పెట్టినా ఆ క్రేజే వేరు. తాజాగా గుచ్చే గులాబీలాగా.. వెలుగిచ్చే మతాబులాగా అంటూ సాగే పాటను మరోసారి గుర్తు చేస్తోంది జాన్వీకపూర్. ఈ పాటను నాకోసమే రాశారు.. అన్నట్టుగా గులాబీ రంగు చీరలో హొయలుపోతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. కోల్‌కతాలో ఓ జ్యువెలర్ నూతన షోరూంను జాన్వీకపూర్ ప్రారంభించింది. తన నవ్వుతో అందరికీ హాయ్ చెప్తూ.. క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో హొయలుపోతూ నెటిజన్లకు నిద్రపట్టకుండా చేస్తోంది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. జాన్వీకపూర్ జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్ పోషిస్తున్న దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు హిందీలో ఉల్జా, మిస్టర్ అండ్ మిసెస్ మహి చిత్రాల్లో నటిస్తోండగా.. ఈ రెండు ప్రాజెక్టులు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.